విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

శుక్రవారం 24 జనవరి 2025 8 పేజీలు

సమగ్ర యువజన విధానంతోనే ఉపాధి

ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణలో ముప్పాళ్ల నాగేశ్వరరావు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : సమగ్ర యువజన విధానం ద్వారా దేశంలో నిరుద్యోగ సమస్య నిర్మూలించవచ్చని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు అన్నారు. దేశంలో నిరుద్యోగ సమస్య పరిష్కరించడంలో ఘోరంగా విఫలమైన మోదీ ప్రభుత్వం నిరుద్యోగంను రికార్డు స్థాయిలో పెంచుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏఐవైఎఫ్ 22వ రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను గుంటూరు మల్లయ్య లింగంభవన్‌లో ముప్పాళ్ల నాగేశ్వరరావు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముప్పాళ్ల మాట్లాడుతూ ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న హామీని అమలు చేయకపోవడం వలనే దేశంలో నిరుద్యోగం పెరిగిపోతుందని చెప్పారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తున్న మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా యువత ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఉద్యోగాలు కల్పించండి అంటే నిరుద్యోగులపై లాఠీచార్జి చేస్తూ అక్రమ కేసులు బనాయించడం సిగ్గుచేటని అన్నారు. దేశ అభివృద్ధిలో యువతకు భాగస్వామ్యం కల్పించకుండా దేశ సంపదంత కూడా అదానీకి దోచిపెడుతున్నారని విమర్శించారు. రాజ్యాంగ మార్పుకు మోదీ మిగతా 2 లో ...

ఇంధన హబ్‌గా ఎన్టీఆర్ జిల్లా

కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : జిల్లాను పునరుత్పాదక ఇందన హబ్‌గా తీర్చిదిద్దేందుకు బృహత్తర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. విద్యుత్ శాఖ, డీఆర్‌డీఏ సంయుక్త ఆధ్వర్యంలో ఎనికేపాడులోని పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన జనజాగృతి ర్యాలీలో కలెక్టర్ గురువారం పాల్గొన్నారు. సూర్యఘర్ పథకం ద్వారా మిగతా 2 లో ...

కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాలి

కృష్ణా జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : కలెక్టరేట్ లోని ప్రజాసమస్యల పరిష్కార వేదిక సమావేశపు మందిరంలో గురువారం గ్రామీణ నీటి సరఫరా అధికారులతో పనుల పురోభివృద్ధిపై జిల్లా కలెక్టర్ డీకె.బాలాజీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లు నిర్మాణం, తాగునీటి సౌకర్యం ఏర్పాటుకు పైప్ లైన్ నిర్మాణం, మైక్రో ఫిల్టర్స్ ఏర్పాటు తదితర పనులకు జిల్లా ఖనిజ ఫౌండేషన్ ట్రస్ట్ కార్పొరేట్ సామాజిక బాధ్యత, ఎంపి ల్యాడ్స్ నిధులతో చేపట్టిన పనులను సత్వరమే పూర్తిచేయాలని అన్నారు. పూర్తి చేసిన పనుల బిల్లులను కాంట్రాక్టర్లకు సకాలంలో చెల్లింపునకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మొదలు పెట్టని పనులపై ప్రత్యేక ంశ్రద్ధ పెట్టాలని, వాటికి టెండర్లు పిలిచి త్వరితగతిన పనులను ప్రారంభించాలన్నారు. గుడివాడ నియోజకవర్గం నందివాడ, గుడ్లవల్లేరులో పెండింగ్ పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ సమావేవంలో గ్రామీణ నీటిపారుదల శాఖ అధికారి నటరాజ్, గనుల శాఖాధికారి కొండారెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు, సిడిపిఓలు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలి

స్త్రీ శిశుసంక్షేమశాఖ కమిషనర్‌ను కోరిన యూనియన్ ప్రతినిధుల బృందం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : రాష్ట్రంలో పనిచేస్తున్న అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్, మినీ వర్కర్స్‌కు తక్షణమే వేతనాలు పెంచాలని ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.లలిత కోరారు. గుంటూరులోని స్త్రీ శిశు సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయంలో గురువారం కమిషనర్ వేణుగోపాల్ రెడ్డిను కలిసిన అసోసియేషన్ ప్రతినిధులు బృందం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా లలిత మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ వర్కర్లు,

హెల్పర్లు, మినీ వర్కర్లు గత 50 సంవత్సరాల నుంచి నేటి వరకు అతి తక్కువ గౌరవ వేతనాలతో పనిచేస్తున్నారని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరిస్తామని, వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడు నెలలైనా ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి, సంబంధిత శాఖ మంత్రి తమ మూడు సంఘాల నేతలను పిలిపించి సమస్యలపై చర్చించాలని, తక్షణమే వేతనాలు పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా విధుల్లో చనిపోయిన వారికి మట్టి ఖర్చులకు రూ.20 వేలు, మినీ సెంటర్లు మెయిన్ టీచర్లుగా గుర్తించడం, గ్రాడ్యూటీనీ తక్షణమే అమలు చేయడం, అంగన్‌వాడీ సెంటర్‌లకు సంబంధించిన సామాగ్రి, ప్రింటెడ్ రికార్డులు, మెనూకు సంబంధించిన ధరలు పెంచడం, ప్రతి నెలా గ్యాస్ బిల్లులు, మెనూ చార్జీలు, మిగతా 2 లో ...

6
ఫ్లోరైడ్ వాటర్‌తో కిడ్నీ వ్యాధులు : సిహెచ్ కోటేశ్వరరావు

3
అమృత యూనివర్సిటీ విద్యార్థి ఆత్మహత్య

3
రూ.15 కోట్లకు నగల వ్యాపారి టోకరా...!!!

1 నుంచి 'పీజీఆర్ఎస్'

మండలానికి ఒక డ్రోన్ : కలెక్టర్ అరుణ్ బాబు

విశాలాంధ్ర-నరసరావుపేట: ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఫిబ్రవరి నెల నుండి నియోజకవర్గ స్థాయిలో నిర్వహించి గ్రామీణ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత కల్పిస్తామని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు అన్నారు. స్థానిక కలెక్టరేట్ లోని ఎస్సార్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో కలెక్టర్ గురువారం పాత్రికేయ సమావేశం నిర్వహించారు. సమావేశంలో కలెక్టర్ అరుణ్ బాబు మాట్లాడుతూ ఆర్నెల్ల కాలంలో విజయవంతంగా నిర్వహించిన కార్యక్రమాలు, రానున్న రోజుల్లో జిల్లా అభివృద్ధికి తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. ఇప్పటి వరకూ విద్యార్థుల సంఖ్య ఆధారంగా ప్రభుత్వ పాఠశాలలకు ఉపాధ్యాయులను కేటాయించే విధానానికి మిగతా 2 లో ...

నేడు ఆటోవర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభ

జయప్రదం చేయండి : గుంటూరు జిల్లా అధ్యక్షులు పుప్పాల సత్యనారాయణ

విశాలాంధ్ర-పెదకాకాని : గుంటూరు మల్లయ్యలింగంభవన్‌లో ఈ నెల 24వ తేదిన ఉదయం 10 గంటలకు జరుగనున్న ఆటో డ్రైవర్స్ & వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) 8వ గుంటూరు జిల్లా మహాసభను జయప్రదం చేయాలని యూనియన్ జిల్లా అధ్యక్షులు పుప్పాల సత్యనారాయణ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని ఆటో

నగర్ కాంప్లెక్స్ సెంటర్‌లో గురువారం జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ ఆటో రంగాన్ని పరిశ్రమగా గుర్తించి సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. జీఓ 21, 31లను వెంటనే మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

సమగ్ర యువజన విధానంతోనే ఉపాధి

కుట్ర చేస్తున్నారని, కేంద్ర హోంమంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడమే అందుకు నిదర్శమని అన్నారు. లౌకిక రాజ్యం ద్వారానే బలహీన వర్గాలకు మేలు జరుగుతుందని చెప్పారు. సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వంతో రాయితీలు తీసుకొని కోట్లాది రూపాయలు ప్రజల సొమ్మును దోచుకుంటున్న ధనవంతుల సంపదను ప్రజలకు పంపిణీ చేయాలనే నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు. మోదీ విధానాల ద్వారానే కార్పొరేట్లు రోజురోజుకి కోట్లాది రూపాయలు ఆదాయం పొందుతున్నారని విమర్శించారు. ధనవంతులకు బ్యాంకు రుణాలు రుణమాఫీ చేస్తూ ప్రజలపై భారం మోపడం సిగ్గుచేట అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని ఫ్రీ జోన్ చేసి అక్కడ భర్తీ చేసే ఉద్యోగాల్లో 26 జిల్లాల నిరుద్యోగులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. కోట్లాది రూపాయలతో అమరావతి అభివృద్ధి చేస్తున్నారని, రాజధాని అన్ని ప్రాంతాల ప్రజలకు సంబంధించింది కాబట్టి అక్కడ భర్తీ చేసే ఉద్యోగాలు కూడా అందరికీ భాగస్వామ్యం ఉండాలని, గతంలో హైదరాబాద్ ఫ్రీ జోన్ కావడం ద్వారా రాష్ట్రవ్యాప్త నిరుద్యోగులకు లబ్ధి చేకూరిందని తెలిపారు. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జంగాల చైతన్య, షేక్ వలిలు మాట్లాడుతూ ఏఐవైఎఫ్ 22వ రాష్ట్ర మహాసభలు ఫిబ్రవరి 6 నుంచి 9వ తేదీ వరకు శ్రీకాకుళం నగరంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 6న వేలాది మంది నిరుద్యోగులతో ప్రదర్శన, బహిరంగ సభ, 7, 8, 9న ప్రతినిధిల మహాసభ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. మహాసభలకు గుంటూరు జిల్లా నుంచి యువత పెద్దసంఖ్యలో తరలివెళ్ళి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అరుణ్‌కుమార్, మేడా హనుమంతరావు, సీపీఐ నాయకులు చిన్ని తిరుపతయ్య, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బందెల నాసర్ జీ, ఏఐవైఎఫ్ నగర అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసరావు, చల్లా మరియదాసు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శివా, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

ఇందన హబ్‌గా ఎన్టీఆర్ జిల్లా

స్థానిక నివాసి వీరరాఘవయ్య 15 రోజుల క్రితం ఏర్పాటు చేసుకున్న సోలార్ ప్యానెల్ వ్యవస్థను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ పథకం ద్వారా ఇంటిపై కప్పుపై అధిక రాయితీతో అతి తక్కువ ఖర్చుతో సోలార్ విధానాన్ని ఏర్పాటు చేసుకుని కరెంట్ బిల్లుల భారాన్ని తగ్గించుకోవచ్చన్నారు. దాదాపు 20ఏళ్లపాటు ఉచితంగా సౌర విద్యుత్‌ను పొందవచ్చని, 3కేవీ వ్యవస్థ ద్వారా నెలకు 300 యూనిట్లు వరకు విద్యుత్‌ను ఉత్పత్తి చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ఈ మురళీమోహన్, డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాసరావు, నోడల్ అధికారి భాస్కర్, సర్పంచ్ పూర్ణచంద్రరావు, ఉప సర్పంచ్ ప్రసాద్, విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలి

సెంటర్ అద్దెలు, విద్యుత్ చార్జీలు చెల్లించాలని కమిషనర్ దృష్టికి తీసుకువెళ్ళడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 0 నుంచి 6 సంవత్సరాల పిల్లలకు ఆధార్‌లు తీయించే ఒత్తిడిని అంగన్‌వాడీ టీచర్లకు తగ్గించాలని, అన్ని జిల్లాల్లో అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ పోస్టులను ఎప్పటికప్పుడు భర్తీ చేయాలని కమిషనర్‌ను కోరారు. ప్రతి నెల 5వ తేది లోపు అన్ని జిల్లాల్లో అంగన్‌వాడీలకు గౌరవ వేతనాలు, బిల్లులు మొత్తం ఖాతాల్లో జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కమిషనర్ స్పందిస్తూ మినీ టీచర్లు, విధులలో చనిపోయిన వారికి రూ.20 వేలు అంశాలు ఫైనాన్స్ పరిధిలో ఉన్నాయని త్వరలో పరిష్కారం లభిస్తుందని చెప్పారన్నారు. కమిషనర్‌ను కలిసిన వారిలో అసోసియేషన్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లు స్వరూప రాణి, విజయ దుర్గ, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడా హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభ

రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మికులకు సున్నా వడ్డీతో బ్యాంకు ద్వారా ఫైనాన్స్ రుణ సౌకర్యం కల్పించాలని, 50 సంవత్సరాలు నిండిన ప్రతి ఆటో డ్రైవర్‌కు రూ.10 వేలు పెన్షన్ ఇవ్వాలని కోరారు. ఆటో స్టాండ్ ఏర్పాటు చేయాలని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఒక్కో కార్మికుడికి రూ.15 వేలు సాయం ఇస్తామని చేసిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గుంటూరులో జరిగే యూనియన్ జిల్లా మహాసభలకు జిల్లాలోని ఆటో కార్మికులు పెద్దసంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో త్రిపర్ణ ఈశ్వరరావు, నరసింహా రెడ్డి, శ్రీనివాసరెడ్డి, హనివి రెడ్డి, ప్రభాకరరెడ్డి, శివ, కేలం శ్రీనివాసరావు, రెడ్డి రాములు, కొండారెడ్డి, శివనాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

1 నుంచి 'పీజీఆర్ఎస్'

బదులుగా పాఠశాలలో ఉన్న తరగతుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయులను కేటాయింపు చేసే విధానాన్ని రానున్న విద్యా సంవత్సరంలో అవలంభించనున్నాం. ఒకటి, రెండు తరగతులకు.. ఆపైన తరగతులకు వేరు వేరుగా టీచర్లను నియమిస్తాం. ఉపాధ్యాయుల రేషనలైజేషన్ లో ప్రభుత్వ పాఠశాలల సంఖ్య ఏ మాత్రం తగ్గబోదు. జిల్లాలో వివిధ ఆరోగ్య సమస్యల వల్ల పూర్తిగా మంచానికి పరిమితమైన వారికి అందించే రూ.15వేలు ఫించన్ పూర్తిగా అర్హులకు మాత్రమే అందించేందుకు తనిఖీలు నిర్వహిస్తున్నాం. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే, డీఎర్వో మురళి పాల్గొన్నారు.

ఇనాం భూముల బాధితులకు న్యాయం చేయాలి

విశాలాంధ్ర-చిలకలూరిపేట : గత పాలనలో జరిగిన తప్పులను సవరించుకుంటూ, ప్రజాభీష్టం మేరకు పాలన చేస్తున్న కూటమి ప్రభుత్వం నిషిద్ధ జాబితాలో ఉన్న ఈనాం భూములను సవరించి బాధితులకు న్యాయం చేయాలని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి చెప్పారు. గురువారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ రాష్ట్రంతో పాటు ఉమ్మడి గుంటూరు జిల్లాలో చాలా ప్రాంతాల్లో ఇనాం భూములు నిషిద్ధ జాబితాలోనే ఉన్నందున క్రయ, విక్రయాలు చేయలేక లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లోనూ క్రమ విక్రయాలు లేకపోవడంతో కోట్లాది రూపాయాల ఆస్తులు ఉన్నా యజమానులు ఏమి చేయలేని దుస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇదే విషయంపై గతంలోనూ ఈ విషయంపై ఎమ్మెల్యే ప్రత్తిపాటిపుల్లారావు, నరసరావుపేట ఎంపీ లావు కృష్ణదేవరాయలను కలిసి బాధితులు కలిసి సమస్య తీవ్రతను వివరించారని గుర్తు చేశారు.

గత ప్రభుత్వంలో అచరణకు నోచుకోని హామీ :

2013 వరకు ఎన్నోసార్లు చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్లు జరిగిన భూములను, ప్రాంతాలను చిన్న అక్షరం పొరపాటుతో నిషేధిత జాబితాలోకి వెళ్లిపోయాయని, అక్కడి నుంచి ఇప్పటి వరకు భూములు, ఆస్తులు, భవనాలు, వ్యాపార సముదాయాలు క్రయ విక్రయాలకు నోచుకోవడం లేదన్నారు. చిలకలూరిపేట పట్టణ ప్రాంతంలోనూ సీఆర్ కాలనీ, బోసు రోడ్డు, సుబ్బయ్యతోట, బాలాజీ థియేటర్ తదితర ప్రాంతాల్లో వందల ఎకరాలు నిషేధిత జాబితాలో ఉన్నాయని వెల్లడించారు. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నాయని, బాధితులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో దీనిపై చర్యలు తీసుకుంటామని, బాధితులకు న్యాయం చేస్తామని చెప్పినా ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. ప్రజల కష్టాలు తెలిసిన ప్రజా ప్రభుత్వంగా కూటమి ప్రభుత్వంలో వారికి న్యాయం జరుగుతుందని బాధితులు విశ్వసిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ఈనాం భూముల విషయంలో జరిగిన తప్పులను సవరించాలని, బాధితులకు న్యాయం చేయాలని బాలాజి కోరారు.

హోరా హోరీగా ఎడ్ల బలప్రదర్శన పోటీలు

బాపట్ల జిల్లా ఎడ్ల జతకు ప్రధమ స్థానం

విశాలాంధ్ర-దుర్గి: మండల కేంద్రమైన దుర్గిలో వేంచేసియున్న శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 71వ వార్షిక కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఒంగోలు జాతి బలప్రదర్శన పోటీలను ఏర్పాటు చేశారు. వినుకొండ రోడ్డులో గురువారం ఏర్పాటు చేసిన న్యూ కేటగిరీ విభాగం లోని ఎడ్ల బండలాగు పోటీలను మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రారంభించారు. ఈపోటీలకు 8 జతల ఎడ్లు పాల్గొన్నాయి. ఎడ్ల బలప్రదర్శన పోటీలు హొరాహొరీగా సాగాయి. బాపట్ల జిల్లా, సంతమాగులూరు మండలం, అదే గ్రామానికి చెందిన వజ్రాల తేజశ్రీ రెడ్డి ఎడ్ల జత 5524.8 అంగుళాల దూరం లాగి ప్రథమ స్థానం కైవశ్యం చేసుకున్నాయి. గుంటూరు జిల్లా, పెదకాకాని మండలం, కోప్పురావూరు గ్రామానికి చెందిన తోట శ్రీనివాసరావు ఎడ్ల జత 5361 అడుగుల దూరం లాగి రెండవ స్థానం దక్కించుకున్నాయి. పల్నాడు జిల్లా, క్రోసూరు మండలం, ఊయందన గ్రామానికి చెందిన సంపటం వీరబ్రహ్మం నాయుడు ఎడ్ల జత 5082.3 అంగుళాల దూరం లాగి మూడవ స్థానంలో నిలిచాయి. గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు మండలం, పెదగొట్టిపాడు గ్రామానికి చెందిన గరికపాటి లక్ష్మయ్య చౌదరి ఎడ్ల జత 5000 అడుగులు దూరం లాగి నాల్గవ స్థానం దక్కించుకున్నాయి. పల్నాడు జిల్లా, శ్యావల్యాపురం మండలం, శానంపూడి గ్రామానికి చెందిన అమృతపూడి కోటయ్య ఎడ్ల జత 4500 అడుగుల దూరం లాగి ఐదవ స్థానంలో నిలిచాయి. ప్రకాశం జిల్లా, పుల్లలచెరువు మండలం, మర్రివేమల గ్రామానికి చెందిన సిద్ది మల్లేశ్వరి ఎడ్ల జత 4282 అడుగుల దూరం లాగి ఆరవ స్థానం దక్కించుకున్నాయి. నల్లగొండ జిల్లా, అనుమల మండలం,అదే గ్రామానికి చెందిన పిల్లి ప్రవీణ్ కుమార్ యాదవ్ ఎడ్ల జత 3750 అడుగుల దూరం లాగి ఏడవ స్థానంలో నిలిచాయి. బహుమతులు వరసగా రూ. 50 వేలు, 40 వేలు, 30 వేలు, 20 వేలు, 15 వేలు, 12 వేలు, 10 వేల చొప్పున గెలుపొందిన ఎడ్ల యజమానులను దాతలు, నిర్వహణ కమిటీ శాలువాలతో సన్మానించి నగదు బహుమతులు అందజేశారు. గూడా శ్రీను, బండ్ల ప్రసాద్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. నిర్వహణ కమిటీ సభ్యులు గందె గోపాల్, కటకం రాంమోహనరావు పర్యవేక్షణలో జరిగిన పోటీలు ముగిసినట్లు నిర్వహకులు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ యేచూరి సునీత సాయి శంకర్, చిరుమామిళ్ళ క్రిష్ణయ్య, లింగా రమేష్, దొండపాటి చెన్నయ్య, గరిణె రమేష్, తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

SBI స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఆర్ఎసిపిసి, 26-1-52, కన్నావారితోట, గుంటూరు-522004.
ఫోన్ : 0863-2337730, మెయిల్ ఐడి : sbi.05256@sbi.co.in

అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8(6) ప్రకారం జారీ చేయడమైనది.

టు,
ఋణగ్రహీతలు : 1.శ్రీమతి గుత్తా శివకుమారి, భర్త: వెంకటేశ్వరరావు, డోర్ నెం.36-17-1143, ఫ్లాట్ నెం.302, తారక హైట్స్, 1వలైను, వసంతరాయపురం, గుంటూరు-522002 **మరియు 2. శ్రీ గుత్తా వెంకట నాగరాజు, తండ్రి: వెంకటేశ్వరరావు,** డోర్ నెం.36-17-1143, ఫ్లాట్ నెం.302, తారక హైట్స్, 1వలైను, వసంతరాయపురం, గుంటూరు-522002.
సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) దీనితో చదువకోవలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు/హామీదారులకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి **తేది. 16-11-2024** న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా **తేది.16-11-2024** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.29,95,720/- (అక్షరాలా ఇరవైతొమ్మిది లక్షల తొంభైఐదు వేల ఏడు వందల ఇరవై రూపాయలు మాత్రమే)** ప్లస్ కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, అనుకోకుండా సంభవించు ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు మొ॥నవి వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.
మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని **తేది. 17-01-2025** న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీన నోటీసును **తేది.22-01-2025** న **(ఆంధ్రజ్యోతి (తెలుగు దినపత్రిక) గుంటూరు జిల్లా ఎడిషన్ మరియు ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీష్ దినపత్రిక) విజయవాడ ఎడిషన్** లలో రూలు 8(2) ప్రకారం ప్రచురించడమైనది.
తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల **తేది.16-11-2024** న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు ఇ-వేలం/ పబ్లిక్ వేలంలో విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు/ కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

తనఖావుంచబడిన స్థిరాస్తి వివరములు

శ్రీమతి గుత్తా శివకుమారి, భర్త: వెంకటేశ్వరరావుకు చెందిన ఆస్థి వివరములు:
షెడ్యూలు-ఎ: గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ జిల్లా, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా, గుంటూరు సిటీ, వసంతరాయపురం 1వలైను, మునిసిపల్ పాత వార్డు నెం.3, బ్లాక్ నెం.12, టి.ఎస్ నెం.717/1 నందలి ఎ.3.30492 చ॥అ॥ల విస్తీర్ణంలో 512 చ॥గ॥ల స్థలములో **"తారక హైట్స్"** పేరుతో నిర్మించబడిన అపార్ట్‌మెంట్‌కు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు:(డోర్ నెం.7-6-251) తూర్పు:** శ్రీ వత్స నిలయం అపార్ట్‌మెంట్, ఈ ఆస్థి యొక్క ప్రహరీ గోడ-86'0"; **దక్షిణం:** కావటి శంకరరావు యొక్క ఆస్తి,ఈ ఆస్తి యొక్క ప్రహరీ గోడ-53'6"; **పడమర:** ముప్పా సుబ్బులు వగైరాల ఆస్తి, ఈ ఆస్తి యొక్క ప్రహరీ గోడ-86'0"; **ఉత్తరం:** 40 అ॥ల వెడల్పు గల మునిసిపల్ రోడ్డు-53'8". **ఈ హద్దుల మధ్య 512 చ॥గ॥లు లేదా 428.09 చ॥మీ॥ల విస్తీర్ణం గల స్థలం మరియు అన్ని సౌకర్యములు, అనుభుక్తపు హక్కులతో పాటు కలదు. అందులో**
షెడ్యూలు-బి: **(గుంటూరు ఎస్ఆర్ఓలో రిజిష్టర్ కాబడిన ది.23-08-2018 నాటి విక్రయ దస్తావేజు నెం.7936/18 ప్రకారం)** పైన తెలిపిన షెడ్యూలు-ఎ ఆస్తి నందు అవిభాజిత, అనిర్దేశిత మరియు విభజించుటకు వీలులేని 51.2 చ॥గ॥ల లేదా 42.80 చ॥మీ॥ల విస్తీర్ణము మరియు **"తారక హైట్స్"** అపార్ట్‌మెంట్ లోని రెండవ అంతస్తు నందు 1460 చ॥అ॥ల ప్లింత్ ఏరియా (కామన్ ఏరియా మరియు కార్ పార్కింగ్ ఏరియాతో కలిపి), స్టిల్ట్ ఫ్లోర్ నందు ఒక మిడ్ సైజ్ కార్ పార్కింగ్ ఏరియాతో పాటు, అన్ని కామన్ మరియు ఉమ్మడి హక్కులు, సౌకర్యములు, అన్ని అనుభుక్తపు హక్కులతో పాటుగల త్రిబుల్ బెడ్‌రూమ్‌లు గల ఫ్లాట్ నెం.302 కు సంబంధించిన యావదాస్థి. **దీనికి హద్దులు: తూర్పు:** శూన్యాకాశము, **దక్షిణం:** శూన్యాకాశము, **పడమర:** శూన్యాకాశము, **ఉత్తరం:** ఉమ్మడి వరండా, ఉమ్మడి మెట్ల మార్గము మరియు ఉమ్మడి లిఫ్ట్.
ప్రదేశం : గుంటూరు, తేది : 22-01-2025 సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆర్ఎసిపిసి, గుంటూరు.

SBI స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా
జె.యమ్.జె. కాలేజి, చెంచుపేట బ్రాంచ్-03253, తెనాలి, గుంటూరు జిల్లా -522202.
ఫోన్ : 9652224283

స్వాధీనత ప్రకటన రూల్ 8(1) (స్థిరాస్తి కొరకు)

1) యస్‌బిఐ ఎడ్యుకేషన్ లోన్ అకౌంట్ నెం.37842333176
2) యస్‌బిఐ సురక్ష లోన్ అకౌంట్ నెం.37843075906
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జె.యమ్.జె. **కాలేజి, చెంచుపేట బ్రాంచ్-03253, తెనాలి, గుంటూరు జిల్లా** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన నిబంధన 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు : 1) పర్మినెంట్ అడ్రస్ : శ్రీ కాళహస్తి శ్రీకర్, తండ్రి: కాళహస్తి శ్రీనివాసరావు,** ఫ్లాట్ నెం. 104, కీర్తి అపార్ట్‌మెంట్స్, కఠెవరం, తెనాలి-522201, **ప్రత్యామ్నాయ చిరునామా:** డి.నెం.7/1బి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ మరియు కూరపాటి పెట్రోల్ బంక్ దగ్గర, అన్నమయ్య సర్కిల్, తిరుపతి-517501, **2) పర్మినెంట్ అడ్రస్ : శ్రీ కాళహస్తి శ్రీనివాసరావు, తండ్రి:** వెంకట రామారావు, ఫ్లాట్ నెం. 104, కీర్తి అపార్ట్‌మెంట్స్, కఠెవరం, తెనాలి-522201, **ప్రత్యామ్నాయ చిరునామా:** డి.నెం.7/1బి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ & కూరపాటి పెట్రోల్ బంక్ దగ్గర, అన్నమయ్య సర్కిల్, తిరుపతి-517501, **3) పర్మినెంట్ అడ్రస్: శ్రీమతి కాళహస్తి పద్మ, భర్త : శ్రీనివాసరావు,** ఫ్లాట్ నెం. 104, కీర్తి అపార్ట్‌మెంట్స్, కఠెవరం, తెనాలి-522201. **ప్రత్యామ్నాయ చిరునామా:** డి.నెం.7/1బి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ & కూరపాటి పెట్రోల్ బంక్ దగ్గర, అన్నమయ్య సర్కిల్, తిరుపతి-517501, వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయిసొమ్ము **1) తేది.16-11-2024 నాటికి రూ.37,54,541/- (అక్షరాల ముప్పై ఏడు లక్షల యాభై నాలుగు వేల ఐదువందల నలభై ఒక్క రూపాయలు మాత్రమే)** మరియు ది.17-11-2024 నుండి తదుపరి జమకూడు వడ్డీ, **2) తేది.16-11-2024 నాటికి రూ.40,821/- (అక్షరాల నలభై వేల ఎనిమిది వందల ఇరవై ఒక్క రూపాయలు మాత్రమే)** మరియు ది.17-11-2024 నుండి క్రాంటాక్చువల్ రేటు ప్రకారం తదుపరి జమకూడు వడ్డీ, అనుకోకుండా సంభవించు ఖర్చులు, కాస్ట్‌లు, ఛార్జీలు మొ॥నవి నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **ది.16-11-2024 న డిమాండ్ నోటీసు జారీచేయడమైనది.**
ఋణగ్రహీత/ తనఖాదారు బకాయిసొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీత, హామీదారు మరియు సాధారణ ప్రజానీకమునకు నోటీసు ఇచ్చి, ఈ దిగువ సంతకందారుడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారము **ది.18-01-2025** న దిగువ పేర్కొన్న **ఆస్తిని లాంఛనముగా స్వాధీనత** తీసుకోవడమైనదని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బ్యాంకువారికి చెల్లించవలసిన బకాయిసొమ్ము **1) తేది.16-11-2024 నాటికి రూ.37,54,541/- (అక్షరాల ముప్పై ఏడు లక్షల యాభై నాలుగు వేల ఐదువందల నలభై ఒక్క రూపాయలు మాత్రమే)** మరియు ది.17-11-2024 నుండి తదుపరి జమకూడు వడ్డీ, **2) తేది.16-11-2024 నాటికి రూ.40,821/- (అక్షరాల నలభై వేల ఎనిమిది వందల ఇరవై ఒక్క రూపాయలు మాత్రమే)** మరియు ది.17-11-2024 నుండి క్రాంటాక్చువల్ రేటు ప్రకారం తదుపరి జమకూడు వడ్డీ, అనుకోకుండా సంభవించు ఖర్చులు, కాస్ట్‌లు, ఛార్జీలు మొ॥నవి **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జె.యమ్.జె. కాలేజి, చెంచుపేట బ్రాంచ్-03253, తెనాలి, గుంటూరు జిల్లా వారి** ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు /తనఖాదారులు/ హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.
సదరు చట్టంలో సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారం ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.

తనఖావుంచబడిన స్థిరాస్తుల వివరములు

గిఫ్ట్ డీడ్ నెం.11058/2000 ప్రకారం **స్థిరాస్తి వివరములు :**
షెడ్యూలు : గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ జిల్లా, గుంటూరు జిల్లా పరిషత్ ఏరియా, గుంటూరు గ్రామము, పట్టా నెం.1207/బి, డి.నెం.1245 లోని 275 చ॥గ॥లు (228.97 చ॥మీ॥)ల విస్తీర్ణముగల ఖాళీ ఇంటి స్థలమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు : తూర్పు :** ఆకుల లక్ష్మీనారాయణ యొక్క స్థలము 62-0", **దక్షిణం :** ఆకుల లక్ష్మీనారాయణ యొక్క స్థలము 40-0", **పడమర :** ఆకుల లక్ష్మీనారాయణ యొక్క స్థలము 62-0", **ఉత్తరం** : 25 అ॥ల వెడల్పుగల రోడ్ 40-0". పైన తెలిపిన హద్దుల మధ్యగల 275 చ॥గ॥లు (228.97 చ॥మీ॥) ల విస్తీర్ణముగల ఖాళీ ఇంటి స్థలము ఆస్తి.
ప్రదేశం : చెంచుపేట సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,
తేది : 18-01-2025 జె.యమ్.జె. కాలేజి చెంచుపేట బ్రాంచ్, తెనాలి, గుంటూరు జిల్లా.

అమృత యూనివర్సిటీ విద్యార్థి ఆత్మహత్య

విశాలాంధ్ర-మంగళగిరి : అమృత విశ్వవిద్యాలయ పీఠం కళాశాలలో ఎంబీఏ మొదటి సంవత్సరం చదువుతున్న కేకే నవదేవ్(22) ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందాడు. మంగళగిరి రూరల్ ఎస్ఐ వెంకట్ కథనం ప్రకారం కురగల్లు గ్రామపరిధిలోని అమృత కళాశాలకు చెందిన విద్యార్థి మృతి చెందినట్లు ఫిర్యాదు వచ్చిందన్నారు. వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు సీసీ కెమేరాలు, విద్యార్థి పూర్తి వివరాలు తెలుసుకొని పరిశీలించారు. ఈ సంఘటనపై తల్లిదండ్రుల నుంచి ఫిర్యాదు తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సంఘటనా స్థలంలో సూసైడ్ లెటర్ స్వాధీనం చేసుకొని దీనిపై క్షుణ్ణంగా దర్యాప్తు చేస్తున్నామని, రూరల్ ఎస్ఐ వెంకట్ తెలిపారు.

రూ.15 కోట్లకు నగల వ్యాపారి టోకరా...!!!

-పరారీలో కుటుంబం.. పోలీసులను ఆశ్రయించిన బాధితులు

విశాలాంధ్ర-దాచేపల్లి: కొట్ల బజారులో ఓ బంగారు నగల వ్యాపారి కుటుంబంతో సహా పరారు కావడంతో అతనికి అప్పు ఇచ్చిన వారంతా లబోదిబోమంటు న్నారు. బుధవారం ఉదయం నుంచే కనిపించకపోవడంతో వారంతా తీవ్ర ఆందోళనకు గురై ఆ రోజు రాత్రే పోలీసుల పంచకు చేరారు. బుధవారం రూ.10 కోట్లు అనుకున్నది కాస్తా గురువారం నాటికి రూ.15 కోట్లకు చేరినట్లు తెలిసింది. రూ.లక్షల్లో అప్పులు ఇచ్చిన వారంతా పోలీసులను ఆశ్రయించారు.

పేద విద్యార్థులను ఆదుకోండి : లేళ్ల అప్పిరెడ్డి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : సమాజంలో నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని ఎమ్మెల్సీ, స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు లేళ్ళ అప్పిరెడ్డి పిలుపునిచ్చారు. వారంతా ఉన్నత విద్యావంతులయ్యేందుకు తమవంతు సహకారం అందించినప్పుడే యావత్ సమాజానికి మేలు జరుగుతుందన్నారు. ఏఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు యద్దనపల్లి బాలరాజు ఆధ్వర్యంలో గురువారం నల్లచెరువు మదరసాలోని విద్యార్థులకు మౌళిక వసతులు కల్పనకు అప్పిరెడ్డి ముఖ్య అతిధిగా హాజరై శ్రీకారం చుట్టారు. అప్పిరెడ్డి మాట్లాడుతూ నేటి ఆధునిక ప్రపంచంలో నాణ్యమైన విద్య యొక్క ప్రాధాన్యత బాగా పెరిగిందని, ఎవరి తలరాతనైనా మార్చగలిగే శక్తి ఒక్క విద్యకు మాత్రమే ఉందన్నారు. మెరుగైన సమాజ ఆవిష్కరణకు అందరూ విద్యావంతులు అవడం ఒక్కటే ఏకైక మార్గమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నల్లచెరువు మదరసా నిర్వాహకులు ముఫ్తీ బాసిత్, ముఫ్తీ మన్సూర్, ఆదం షఫి, స్ఫూర్తి ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి బందా రవీంద్రనాథ్, కార్పొరేటర్లు షేక్ రోషన్, పాపతోటి అంబేద్కర్, దూపాటి వంశీ, బూసి రాజలత, రిటైర్డ్ ప్రిన్సిపాల్స్ కంజుల సత్యనారాయణరెడ్డి, డాక్టర్ పోలే ముత్యం, బత్తుల దేవానంద్, తదితరులు పాల్గొన్నారు.

విమానాశ్రయ భూములు పరిశీలించిన అధికారులు

విశాలాంధ్ర-విజయపురిసౌత్: న్యూఢిల్లీకి చెందిన ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా నేతృత్వంలోని జాయింట్ జనరల్ మేనేజర్ ఏఎస్ఎన్ మూర్తి ఆధ్వర్యంలో 6 గురు సభ్యుల బృందం గురువారం నాగార్జున సాగర్ లోని నూతన విమానాశ్రయం ఏర్పాటుకు కావాల్సిన భూములను పరిశీలించారు. గురజాల ఆర్డీఓ వి.మురళీకృష్ణతో కలిసి ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు మాచర్ల మండలంలోని విజయపురిసౌత్, పసువేముల, చింతలతండా, నాగులవరం గ్రామాల్లో విమానాశ్రయానికి ప్రతిపాదించిన భూములను పరిశీలించి నివేదికను సిద్ధం చేసుకున్నారు. సాగర్‌లో నూతన ఎయిర్‌పోర్ట్‌కు కావాల్సిన సౌకర్యాలు, వాతావరణ పరిస్థితులను అంచనా వేశారు. ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా బృందం వెంట మాచర్ల తహసీల్దార్ బి.కిరణ్ కుమార్, మండల ఆర్ఐ అనిల్ కుమార్, మండల సర్వేయర్ వై.రఘుపతి తదితరులు ఉన్నారు.

పశు ఆరోగ్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-ఈపూరు : ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను పాడి రైతులు వినియోగించుకుని ప్రయోజనం పొందాలని కొండ్రముట్ల పశువైద్యాధికారి వి.గోపాల్ నాయక్ అన్నారు. మండలంలోని బోడిశంభునివారిపాలెం గ్రామంలో నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరంలో దూడలకు, గొర్రెలు, మేకలకు నట్టల నివారణ, గర్భకోస చికిత్స, చూడి పరీక్షలు చేసి అవసరమైన వాటికి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది, గ్రామస్తులు, పాడి రైతులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుడి మృతికి సంతాపం

విశాలాంధ్ర-చిలకలూరిపేట : మున్సిపల్ పారిశుధ్య కార్మికుడు గుడిసె యేసురత్నం (35)అనారోగ్య కారణంతో బుధవారం రాత్రి మృతి చెందారు. సమాచారం అందుకున్న సీపీఐ నాయకులు ఆయన నివాసానికి వెళ్లి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో సీపీఐ ఇన్‌చార్జి ఏరియా కార్యదర్శి తాళ్లూరి బాబురావు, కార్యవర్గ సభ్యురాలు చెరుకుపల్లి నిర్మల, ఏఐవైఎఫ్ పల్నాడు జిల్లా కార్యదర్శి షేక్ సుభాని, మున్సిపల్ యూనియన్ నాయకులు కొమరగిరి చెంచయ్య, అంజయ్య, అక్కులయ్య తదితరులు పాల్గొన్నారు.

వ్యాధుల నియంత్రణకు పశు ఆరోగ్య శిబిరాలు

విశాలాంధ్ర-ఈపూరు : పశువుల ఆరోగ్య పరిరక్షణ పాల ఉత్పాదకతను పెంచడానికి, వ్యాధులను నియంత్రించడానికి ప్రభుత్వం ఉచితంగా గ్రామాల్లో పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తుందని ఈపూరు పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పయ్యావుల శ్రీనివాసమూర్తి అన్నారు. ఉచిత పశు ఆరోగ్య శిబిరాన్ని మండలంలోని అంగలూరు గ్రామంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాడి రైతులను ఉద్దేశించి పయ్యావుల శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ పశు వైద్య శిబిరాల ద్వారా పశువులకు వైద్య చికిత్సలు, నట్టల నివారణ మందుల పంపిణీ, గర్భకోశ వ్యాధులకు చికిత్స, పశు వ్యాధి నిర్ధారణ పరీక్షలు, వ్యాధి నిరోధక టీకాలు, శాస్త్రీయ యాజమాన్యంపై అవగాహన వంటి సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఈ నెల 30వ తేదీ వరకు నిర్వహిస్తున్న పశువైద్య శిబిరాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గేదెలు, గొర్రెలు, మేకలు మొదలైన వాటికి నట్ట నివారణ మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారులు, వైద్య సిబ్బంది, గ్రామస్తులు, కూటమి నాయకులు, పాడి రైతులు పాల్గొన్నారు.

ఘనంగా మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-బొల్లాపల్లి : విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను గురువారం విటంరాజుపల్లె గ్రామం ఉషోదయ మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. కేక్ కటింగ్ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. పాఠశాలలో ఉన్న పిల్లలకు పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం భోజనం స్వయంగా వడ్డించారు. వారి సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున రావు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఘనంగా సుభాష్‌చంద్రబోస్ జయంతి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఒక అసాధారణ వ్యక్తి అని, ఆచరణలో ఆయన చూపించిన ధైర్యం సాధించిన విజయాలు 20వ శతాబ్ధపు భారతదేశ ముఖ చిత్రంపై ఆయనను అపూర్వ వ్యక్తిగా ఆవిష్కరిస్తాయని అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి అన్నారు. స్థానిక కొత్తపేట కూడలి నందు ఉన్న సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద ఆయన జయంతి వేడుకలు అవగాహన సంస్థ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టీసీ పెన్షనర్స్ అసోసియేషన్ కన్వీనర్ ఎల్.మురళీకృష్ణ, సంస్థ సీనియర్ సభ్యులు ఆర్.వెంకటరత్నం, భావన్నారాయణలు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి

విశాలాంధ్ర-కాకుమాను : కాకుమాను గ్రామానికి చెందిన సూరే శ్రీనివాసరావు (58) ద్విచక్ర వాహనం నడుపుతుండగా ప్రమాదవశాత్తు అదుపుతప్పి గ్రామంలోని పడమర చెరువులోపడి గురువారం మరణించాడు. భార్య సుధారాణి ఫిర్యాదు మేరకు కాకుమాను ఎస్సై ఏకనాథ్ పృద్వి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన డీఎస్పీ

విశాలాంధ్ర-పెదనందిపాడు : సౌత్ జోన్ డీఎస్పీ జి.భానోదయ గురువారం ప్రత్తిపాడు సీఐ డి.శ్రీనివాసరావుతో కలిసి పెదనందిపాడు పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్సై మధుపవన్‌ను మండలంలోని శాంతిభద్రతల గురించి ఆరా తీశారు. సమస్యాత్మక గ్రామాలలో నిఘా పెంచాలని సూచించారు. ఆర్థిక నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆమె మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

హెల్మెట్ దారణ - ప్రాణానికి రక్షణ

విశాలాంధ్ర-నరసరావుపేట: హెల్మెట్ దారణ-ప్రాణానికి రక్షణ కల్పిస్తుందని ద్విచక్ర వాహనదారులందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పల్నాడు జిల్లా రవాణా శాఖ అధికారి జి. సంజీవ్ కుమార్ అన్నారు. స్థానిక ఆర్టీవో కార్యాలయంలో సంజీవ్ కుమార్ విశాలాంధ్రతో మాట్లాడుతూ జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ఈనెల 16వ తేదీ నుండి ఫిబ్రవరి 15వ తేదీ వరకు 39 వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని వాహనదారులకు, విద్యార్థులకు డ్రైవింగ్ లైసెన్స్ పొందటం, హెల్మెట్ ధరించటం, ర్యాష్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్, త్రిబుల్ రైడ్ పై అవగాహన సమావేశాలు నిర్వహిస్తామన్నారు. వాహనదారులందరూ రవాణా శాఖ సూచనలు పాటించి క్షేమంగా తమ ప్రయాణాలను ముగించుకోవాలని కోరారు. ఏడాది రహదారి భద్రత మాస ఉత్సవాలను "శ్రద్ధ వహించండి" అనే నినాదంతో అధికారులకు సహకరించాలని రవాణా శాఖ అధికారి సంజీవ్ కుమార్ కోరారు.

పురపరిపాలన శాఖ

వినుకొండ పురపాలక సంఘం

'ఇ-ప్రొక్యూర్‌మెంట్' షార్టు టెండరు నోటీసు

నిట్ నెం :59/2025/ఇ1 **తేది : 23-01-2025**

(1) పనిపేరు : వినుకొండ పురపాలక సంఘంనకు సంబంధించి కన్సర్‌వెన్సీ సామానులు సప్లయి చేయు పనికి సంబంధించి ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్లు పిలువబడుచున్నవి. కన్సర్‌వెన్సీ సామానులు సప్లయి చేయు పనికి సంబంధించి టెండరు స్వీకరణకు **చివరి తేది / సమయం 07-02-2025, సాయంత్రం 4.00గం॥ల వరకు. 3) సంబంధిత మున్సిపల్ కమిషనర్ పేరు : శ్రీ యమ్. సుభాష్ చంద్రబోస్, కమీషనరు, వినుకొండ పురపాలక సంఘము, ఫోన్ నెం. 08646-273656,** మున్సిపల్ ఇంజనీరు, వారి సెల్ నెం. **7093403724.** తదుపరి వివరములను **http://tender.apeprocurment.gov.in** వద్ద ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ నందు చూడవచ్చును.

కమిషనర్,
వినుకొండ పురపాలక సంఘం

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

కార్పొరేట్ ఆఫీస్ : 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600 015, తమిళనాడు, ఇండియా. www.hindujahousingfinanace.com

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధనలు 9(5), మరియు 9(1) కింద రుణగ్రహీతకు స్థిర ఆస్తి అమ్మకపు నోటీసు

తేదీ: 23-01-2025

టు,
1.శ్రీ చిన్న ప్రకాశరావు తురకా, తండ్రి తురకా భూషణం (రుణగ్రహీత)
2. శ్రీమతి ప్రసన్న తురకా భర్త చిన్న ప్రకాశరావు తురకా (సహ-రుణగ్రహీత),
ఆర్/ఓ. డి.నెం. 6-36, గోరంట్ల, గుంటూరు, అపోస్తుల్ చర్చి ఎదుట, అర్బన్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్, ఇండియా-522034.
విషయం: సర్ఫేశీ చట్టం, 2002 కింద హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్ ద్వారా హామీగా పెట్టిన ఆస్తి విక్రయం
రిఫరెన్స్: రుణ ఖాతా నం. AP/VWD/BENZ/A000000373 **మరియు** AP/VWD/VJDA/A000000269
డియర్ మేడమ్(లు)/ సర్(లు),
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట సెక్యూరిటైజేషన్ చట్టం చదివేది) కింద రూపొందించబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనల యొక్క రూల్ 2(ఎ) ప్రకారం 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై - 600 015, తమిళనాడు, ఇండియా వద్ద కార్పొరేట్ కార్యాలయం మరియు 54-20-10/1ఎ, ప్లాట్ నెం: 43, 3వ అంతస్తు, ఎస్‌బీఐ బ్యాంక్ ఎదురుగా, మెయిన్ రోడ్, గురునానక్ కాలనీ, విజయవాడ, పిన్- 520 008 నందు బ్రాంచ్ కార్యాలయం కలిగియున్న ఎం/ఎస్. హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇకపై సెక్యూర్డ్ క్రెడిటార్‌గా పేర్కొనేది) అధీకృత అధికారిగా నేను సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు,2002 యొక్క నియమాలు 8(5) మరియు 9(1) ప్రకారం మీకు ఈ నోటీసును జారీ చేడమైనది. అదే క్రింది విధంగా ఉంది:-
1.సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (సర్ఫేశీ చట్టం) మరియు దాని కింద రూపొందించబడిన నిబంధనల కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి మీకు పంపిన నోటీసులో ప్రస్తావించిన విధంగా స్థిర ఆస్తి(హామీగాపెట్టిన ఆస్తి)కి సంబంధించి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సర్ఫేశీ చట్టం) మరియు దాని కింద పొందుపరచిన నిబంధనల కింద సెక్యూర్డ్ క్రెడిటార్స్‌కు సంక్రమించిన అధికారాలను వినియోగించి **హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్) ద్వారా తేదీ: 28-01-2023న రోజువారీ వార్తాపత్రికలు అంటే 'ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ & ప్రజాశక్తి'లో** ప్రచురించబడిన... **24-01-2023**న జారీ చేసిన స్వాధీనత నోటీసును మరియు హామీగా పెట్టిన ఆస్తి వద్ద స్పష్టమైన ప్రదేశంలో అతికించిన నోటీసు ను దయచేసి చదువగలరు. కోర్టు నియమించిన రిసీవర్ ద్వారా 18-10-2024న ఈ ఆస్తి భౌతికంగా స్వాధీనం చేసుకోవడమైనది.
2. ఈ రోజు వరకు, మీరు మీ బకాయిలను పూర్తిగా హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్ కి చెల్లింపు చేయనందున సర్ఫేశీ చట్టం మరియు దానికింద రూపొందించిన నిబంధనల ప్రకారం హామీగా పెట్టిన ఆస్తిలో దిగువ పేర్కొన్న భాగాన్ని విక్రయించాలని హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్ ప్రతిపాదిస్తోంది. హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్ హామీగాపెట్టిన ఆస్తిని బహిరంగ వేలం ద్వారా విక్రయించాలని భావిస్తోంది. హామీగా పెట్టిన ఆస్తి అత్యధిక బిడ్/కొనుగోలు ధరను అందించే ఉద్దేశిత కొనుగోలుదారులలో ఒకరికి విక్రయించబడుతుంది. ఇది నిర్ణయించిన రిజర్వ్ ధర **రూ.18,50,000/- (పద్దెనిమిది లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే)** కంటే తక్కువగా ఉండదు. సీలువేసినబిడ్/ఆఫర్‌ను సమర్పించడానికి చివరి తేదీ: **08-02-2025** మరియు
వేలం తేదీ: 10-02-2025.
వేలం నోటీసు కూడా **తేదీ:24-01-2025న** రెండు రోజువారీ **వార్తాపత్రికలలో అంటే వరుసగా 'ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్' మరియు 'విశాలాంధ్ర'లో** ప్రచురించబడింది.
3. మీరు పొందిన రుణానికి సంబంధించి రుణ ఒప్పందం మరియు ఇతర పత్రాలలో పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం **21-01-2025 నాటికి రూ.21,97,122/- (ఇరవై ఒక్క లక్షల తొంభైఏడు వేల నూట ఇరవైరెండు రూపాయలు మాత్రమే)** లను తదుపరి వడ్డీ పీనల్ వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలతో కలిపి ఈ నోటీసు వచ్చిన **15 రోజులలోపు** చెల్లించడంలో విఫలమయినట్లయితే ఈ క్రింద పేర్కొన్న హామీగా పెట్టిన ఆస్తి వేలం/ప్రైవేట్ ఒప్పందంలో విక్రయించబడుతుందని మేము మీకు నోటీసు ఇవ్వడమైనది. ఇంతకుముందు కూడా వేలం నిర్వహించబడినప్పటికీ రిజర్వ్ ధరకు సమానమైన బిడ్ రాలేదు. నిర్ణీత గడువులోగా మీరు మొత్తం బకాయిలను చెల్లించనట్లయితే మీకు తదుపరి ఎలాంటి నోటీసు ఇవ్వబడదు మరియు దిగువ పేర్కొన్న హామీగాపెట్టిన ఆస్తి ప్రైవేట్ ఒప్పందం ద్వారా విక్రయించబడుతుంది. హామీగాపెట్టిన ఆస్తి విక్రయించగా వచ్చిన ఆదాయాన్ని సర్దుబాటు చేసిన తర్వాత హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్ కి మీరు చెల్లించాల్సిన రుణం మొత్తంలో ఏదైనా మిగిలి ఉంటే... అది మీ నుండి వసూలు చేయబడుతుందని గమనించగలరు.

స్థిర ఆస్తి యొక్క వివరాలు (హామీగా పెట్టిన ఆస్తి) :

గుంటూరు జిల్లా, కొరిటిపాడు సబ్ రిజిస్ట్రార్, గోరంట్ల గ్రామం మరియు గ్రామ పంచాయతీ, సబ్ డివిజన్ నం.469/3సి, డివిజన్ నం.469/3లో అసెస్‌మెంట్ నం.887, డోర్ నం.6-36 ఆధారంగా ఉన్న ఆస్తి 60.6 చదరపు గజాలు లేదా 50.59 చదరపు మీటర్ల విస్తీర్ణంలో గల ఆర్‌సిసి పైకప్పు భవనం యొక్క ఆస్తి మొత్తంగా. హద్దులు: తూర్పు: బి.వెంకయ్య ఆస్తి, దక్షిణం: పంచాయతీ బజార్, పడమర: చెన్నయ్య ఆస్తి, ఉత్తరం: టి.వీరయ్య ఆస్తి.

మీ విశ్వాసపాత్రుడు,
హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున
(అధీకృత అధికారి)

బాప్టిస్ట్ ఆస్తులను పరిరక్షిస్తాం : చీఫ్ విప్ జీవీ

విశాలాంధ్ర-వినుకొండ : స్థానిక నరసరావుపేట రోడ్‌లోని మిస్సమ్మ బంగ్లాలో ఇమ్మానుయేల్ తెలుగు బాప్టిస్ట్ సంఘ సభ్యులు ప్రార్థనా పూర్వకంగా ఏర్పాటు చేసుకున్న సిలువను బుధవారం అర్ధరాత్రి క్రైస్తవ దొంగల సహ కారంతో దళారులు తొలగించారు. గురువారం ఉదయాన్నే సిలువ తొలగించిన విషయాన్ని తెలుసుకున్న బాప్టిస్ట్ సంఘ కమిటీ సభ్యులు, సంఘ పెద్దలు మిస్సమ్మ బంగ్లాలోని సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావులను టీడీపి కార్యాలయంలో కలిసి సమస్యను వివరించగా, క్రైస్తవుల పక్షంగా కూటమి ప్రభుత్వం అధికారులు పనిచేస్తారని హామీ ఇచ్చారు. దళారులు సిలువను తొలగించిన తీరు, క్రైస్తవుల మనోభావాలను దెబ్బతీసిన దళారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఇమ్మానుయేల్ తెలుగు బాప్టిస్ట్ చర్చి సంఘ సభ్యులు, కమిటీ, సంఘ పెద్దలుకోరారు. స్పందించిన జీవి వినుకొండ తహశీల్దార్ సురేష్ నాయక్ రికార్డులు పరిశీలించాలని, పట్టణ సిఐ శోభన్‌బాబుకు సిలువను తొలగించి క్రైస్తవుల మనోభావాలు దెబ్బతీసిన నిందితులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం పట్టణ పోలీస్ స్టేషన్లో నరసరావుపేట డీఎస్పి నాగేశ్వరరావు, పట్టణ సిఐ శోభన్‌బాబులను కలిసి నిందితులపై చర్యలు తీసుకోవాలని బాప్టిస్ట్ సంఘ పెద్దలు కోరారు. తహశీల్దార్ సురేష్ నాయక్‌ని కలిసి వందల సంవత్సరాల క్రితం క్రైస్తవ మిషనరీలు ఎంతో శ్రమపడి సంపాదించిన క్రైస్తవస్తులను సంరక్షించ కోవాల్సిన బాధ్యత ఉందని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాప్టిస్ట్ సంఘ కార్యదర్శి జి. ఆశీ వరప్రసాద్, ఉప కార్యదర్శి కె. వినోద్, మున్సిపల్ వైస్ చైర్మన్ బి. గబ్రియేల్, బాప్టిస్ట్ సంఘపెద్దలు, సీనియర్ సంఘ కాపరి బి. జాషువా పి. ఫిలిప్, పి నరసింహ రావు, కె. శివ కుమార్, టి. జోసఫ్, పి. ప్రసాద్, సంఘస్థులు తదితరులు పాల్గొన్నారు.

కళాశాలలో మధ్యాహ్న భోజనం నిర్వహణ కమిటీకి అప్పగించాలి

సీపీఐ నేత తెలనాకుల సత్యనారాయణ

విశాలాంధ్ర-దాచేపల్లి : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం నిర్వహణ కమిటీకి అప్పగించాలని సీపీఐ సీనియర్ నాయకుడు, కళాశాల అభివృద్ధి కమిటీ గౌరవాధ్యక్షుడు, మహాత్మాగాంధీ మధ్యాహ్న భోజనం నిర్వహణ విద్యాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తెలనాకుల సత్యనారాయణ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఆయన గురువారం డీఈఓను కలిసి వినతిపత్రం అందజేశారు. రెండు దశాబ్దాలకు పైబడి దాతల సహకారంతో కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్నం పూట ఉచితంగా భోజనం పెడుతున్నట్లు పేర్కొన్నారు. అయితే ఈ నెల ప్రారంభం నుంచి రాష్ట్రంలోని అన్ని జూనియర్ కళాశాలల్లో ప్రభుత్వమే మధ్యాహ్న భోజనం అమలు చేస్తున్నట్లు చెప్పారు. దీని నిర్వహణ బాధ్యతను స్థానికంగా ఉన్న ఉన్నత పాఠశాలకు అనుసంధానం చేసి నడుపుతున్నట్లు తెలిపారు. అందులో ఉన్న సాంకేతిక ఇబ్బందులను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. వాటి పరిష్కారంలో భాగంగా కళాశాలలో బాధ్యతను కమిటీకి అప్పగించినట్లయితే ఇంకా సమర్థవంతంగా నడుపుతామని భరోసా ఇచ్చారు. ఇందులో 21 సంవత్సరాలకు పైబడిన అనుభవం ఉందన్నారు. దీనికి దాతల సహకారం కూడా మెండుగా ఉన్నట్లు తెలిపారు. కమిటీకి అప్పగించినట్లయితే బీపీటీ బియ్యంతో పాటు పప్పు, కూర, సాంబారు, మజ్జిగ చేసి మంచి రుచికర మైన భోజనం పెడతామని భరోసా ఇచ్చారు. ఈ విషయాన్ని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, టీడీపీ పాలకమండలి సభ్యుడు జంగా కృష్ణమూర్తి దృష్టికి కూడా రాతపూర్వకంగా తీసుకెళ్ళినట్లు చెప్పారు. కావున సంబంధిత నేతలు, జిల్లా కలెక్టర్, విద్యా శాఖ ఉన్నతాధికారులు సహకరించి ప్రభుత్వపరంగా తగిన చర్యలు తీసుకొని కళాశాలలో ఎండీఎం నిర్వహణ బాధ్యతను కమిటీకి అప్పగించాలని కోరారు.

విద్యార్థులకు థర్మల్ వాటర్ బాటళ్ల పంపిణీ

విశాలాంధ్ర-మంగళగిరి : మంత్రి నారా లోకేష్ లాగా విద్యార్థులు కష్టపడి అనుకున్నది సాధించాలని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. మంత్రి నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం మంగళగిరి పట్టణంలోని వివర్స్ కాలనీలో గల మున్సిపల్ హైస్కూల్లో సోలర సంస్థ వారిచే 1100 మంది విద్యార్థులకు థర్మల్ వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. యార్లగడ్డ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ 40 సంవత్సరాలు తర్వాత మంగళగిరిలో టీడీపీ భారీ మెజారిటీతో గెలిచి లోకేష్ చరిత్ర సృష్టించారని అన్నారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో కెలో ఇండియా సభ్యులు డాక్టర్ కాకాని తరుణ్, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్, ఉపాధ్యాయ సంఘం నాయకులు, కె.సైదా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మెప్మా అర్బన్ మార్కెట్‌లో కమిషనర్ తనిఖీలు

విశాలాంధ్ర, తెనాలి : ప్రభుత్వ ఆదేశాల మేరకు మెప్మా తెనాలి పురపాలక సంఘం నందు స్వయం సహాయక సంఘ సభ్యులు వివిధ బ్యాంకుల నుండి రుణములు తీసుకొని ఇంటి వద్దే ఉత్పత్తులను తయారు చేసుకొని చిన్న వ్యాపారాలు చేసుకుంటూ ఆదాయం కల్పించడమే మెప్మా ముఖ్య ఉద్దేశమని తెనాలి మున్సిపల్ కమిషనర్ బి.శేషన్న తెలిపారు. ఎక్కువ మంది గ్రూపు సభ్యులు తమ ఉత్పత్తులను అమ్ముకోవడం కోసం ప్రతి నెలలో రెండు రోజులు అర్బన్ మార్కెట్ ఏర్పాటు చేయడమైనదని చెప్పారు. బుట్టలు, సంచులు, పిండి వంటలు, పచ్చళ్ళు, బట్టలు, ఇతర గృహోపకరణాలు తక్కువ ధరకే నాణ్యమైన వస్తువులు ఈ అర్బన్ మార్కెట్ నందు లభిస్తాయని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పండుగ వాతావరణంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-నరసరావుపేట: జనవరి 26వ తేదీన నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించాలని జిల్లా అధికారులను కలెక్టర్ అరుణ్ బాబు ఆదేశించారు. కలెక్టరేట్ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన పెరేడ్ గ్రౌండ్లో ఈనెల 26వ తేదీన నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై అన్ని శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ గురువారం సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకల కోసం పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. వేడుకలను మినిట్ టూ మినిట్ నిర్వహించేలా చూడాలని, ఎలాంటి లోటుపాట్లు ఎదురు కాకుండా చూసుకోవాలన్నారు. జిల్లా అధికారులు అంతా ఒక కుటుంబంలా వేడుకలను నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సూరజ్, డిఆర్ఓ మురళి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

చిరువ్యాపారులకు తోపుడుబండ్లు

విశాలాంధ్ర-తుళ్లూరు : మండల పరిధిలోని రాయపూడిలో గురువారం చిరు వ్యాపారులకు టీడీపీ మండల అధ్యక్షులు జొన్నలగడ్డ కిరణ్ కుమార్ తోపుడుబండ్లు ఉచితంగా అందజేశారు. మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో 17 మంది చిరువ్యాపారులకు వారి జీవనోపాధికి అవసరమైన బండ్లు ఇచినట్లు కిరణ్ కుమార్ చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మూల్పూరి శ్రీనివాసరావు, బండ్ల పట్టాభిరామయ్య, జమ్ముల అనిల్, కె.నరేంద్ర, చిలకా బసవయ్య, షేక్ జాన్ సాహెబ్, కోకిల పాల్గొన్నారు.

ఆవల రవికిరణ్ ఆధ్వర్యంలో లోకేష్ జన్మదినం

విశాలాంధ్ర-మంగళగిరి : రాష్ట్ర మంత్రి, స్థానిక శాసనసభ్యులు నారా లోకేష్ జన్మదినం సందర్భంగా గురువారం మంగళగిరి మండలం కృష్ణాయపాలెం గ్రామంలో శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి వారి దేవాలయంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆవల రవికిరణ్ అభిషేకం జరిపించి, మొక్కులు నాటారు. అలాగే షారోన్ చిల్డ్రన్ హోంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. కృష్ణయపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

కిరణ్, సాయిచంద్ ఆధ్వర్యంలో:

మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళగిరి నియోజకవర్గ టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు రాయపూడి కిరణ్, తాడేపల్లి పట్టణ టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు కంభం సాయి చంద్ ఆధ్వర్యంలో చిన్నకాకాని షైన్ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ భాస్కర్, గుంటూరు పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు జంగాల వెంకటేష్, తాడేపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి ధారా దాసు, మంగళగిరి నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఇట్టా భాస్కర్, టీఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నల్లగొర్ల సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ



విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి పట్టణంలో రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా టీడీపీ పద్మశాలి సాధికారిక సభ్యులు జొన్నాదుల బాలకృష్ణ ఆధ్వర్యంలో గురువారం పూజలు, వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. తొలుత శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో మంత్రి లోకేష్, ఆయన కుటుంబ సభ్యుల పేరు మీద పూజలు అనంతరం సేవా కార్యక్రమాలు ప్రారంభించారు. పాత మంగళగిరి జీఆర్ స్కూల్లో విద్యార్థులకు నోటు పుస్తకాలు, స్టేషనరీ కిట్లను పంపిణీ చేశారు. టీడీపీ పాలకమండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకిదేవి హాజరయ్యారు. ఆయా కార్యక్రమాల్లో రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మున్నంగి శివ శేషగిరిరావు, టీడీపీ పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి, పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, పార్టీ బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు వాకా మాధవరావు గౌడ్ పాల్గొన్నారు.

లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర, దుగ్గిరాల : దుగ్గిరాలలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్

బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించగా, 70 మంది రక్తదాతల పాల్గొని రక్తదానం చేశారు. చింతలపూడి ప్రియదర్శిని కళాశాల విద్యార్థులు పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షురాలు కేసంనేని అనిత, ఎంపీపీ షేక్ జబీన్, రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకటరావు, జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ పసుపులేటి సాయి చైతన్య, పార్టీ నాయకులు వల్లూరు నరసింహారావు, తాళ్ల అశోక్ యాదవ్, ఎండి నిజాముద్దీన్, జలాలుద్దీన్, గౌరనేని అనిల్, నక్క చిరంజీవి, వాసిరెడ్డి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అన్నా క్యాంటిన్ వద్ద...

స్థానిక రైలుపేట బోసు బొమ్మ సెంటర్ అన్న క్యాంటీన్ వద్ద గురువారం మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా భారీ కేకును కట్ చేసి లోకేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రత్యేకంగా తయారుచేసిన వంటకాలతో అన్న క్యాంటీన్ వద్ద భోజనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షురాలు కేసంనేని శ్రీ అనిత,ఎంపీపీ షేక్ జబీన్, రాష్ట్ర వాణి శుభాకాంక్షలు ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకటరావు, ప్రవాస భారతీయులు చంపాల సుబ్బారావు పాల్గొన్నారు.

గంజాయిపై ఉక్కుపాదం : డీఎస్పీ

విశాలాంధ్ర-తాడేపల్లి : గంజాయి అమ్ముతున్న వారికిపై, సేవిస్తున్న వారిపైన ప్రత్యేక దృష్టి పెట్టినట్లు డీఎస్పీ మురళీకృష్ణ అన్నారు. గురువారం తాడేపల్లి పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాడేపల్లి మండల పరిధిలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి గంజాయి అమ్ముతున్న ఆరుగురు యువకులతో పాటు రూ.50 వేలు విలువచేసే ఒక కేజీ 20 గ్రాములు గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ప్రత్యేక టీములు పెట్టి గంజాయి పూర్తిగా నిర్మూలిస్తామని గంజాయి నిర్మూలనలో వ్యూహాత్మకంగా గంజాయి అమ్మే వాళ్ళని పట్టుకుంటున్న సీఐ కళ్యాణ్ రాజుతో పాటు తన సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.

ప్రజా సమస్యలపై అలసత్వం వీడాలి : జీవీ

విశాలాంధ్ర-వినుకొండ : ప్రజా సమస్యలపై అలసత్వం, విధులు, నిధుల పట్ల జవాబుదారీతనం ఉండాలని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు కఠిన హెచ్చరికలు చేశారు. మరీ ముఖ్యంగా పంచాయతీ నిధుల్ని అభివృద్ధి కార్యక్రమాలకే వెచ్చించాలని, ప్రతి ఒక్క రూపాయికి లెక్క ఉండేలా చూడాలని స్పష్టం చేశారు. గురువారం వినుకొండలోని తన కార్యాలయంలో పంచాయతీరాజ్ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఈ మేరకు మార్గనిర్దేశం చేశారు. అన్ని మండలాల ఎంపీడీవోలు, ఈవో ఆర్డీలు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన చీఫ్ విప్ జీవీ గ్రామ పంచాయతీలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని, పల్లెలను ప్రగతి సీమలుగా తీర్చిదిద్దేందుకు అధికారులు తమవంతు సహకారం అందించాలని కోరారు. పల్లెల్లోని ప్రతి వీధిలో దీపాలు వెలగాలని, స్వచ్ఛత, పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. ఇంతకు ముందు మాదిరిగా స్థానిక సంస్థల నిధులు మళ్లించేది లేదని, వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, ఆ ఫలితాలన్నీ ప్రజలకు కనిపించాలన్నారు. ఈ విషయంలో ప్రభుత్వ కృషి - ప్రజల అవసరాల మధ్య అధికారులు సంధానకర్తలుగా ఉండి పల్లెల్లో కొత్త వెలుగులు నింపాలని కోరారు. ప్రస్తుతం అమలులో ఉన్న 2, 3పంచాయతీలకో కార్యదర్శి ఉండే క్లస్టర్ విధానం రద్దుకానుందని ఆ మేరకు వారిపైనా పనిభారం తగ్గుతుందని సమర్థంగా సేవలు అందించే వీలు కలుగుతుందన్నారు.

లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర- కంచికచర్ల: పట్టణంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద విద్య శాఖ మంత్రి నారా లోకేష్ 42వ పుట్టినరోజు సందర్భంగా గురువారం స్థానిక ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య 42 కేజీల కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నారా లోకేష్ ఎన్నో అవమానాలు ఎదుర్కొని గొప్ప ప్రజా నాయకుడుగా ఎదిగారన్నారు. యువగళం పాదయాత్ర సమయంలో ప్రజా సమస్యలు విని ప్రభుత్వం వచ్చాకా వారికి అండగా నిలిచారన్నారు. విద్యామంత్రిగా రాష్ట్రంలో విద్యా వ్యవస్థకు నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కోకండి బాబు, బుద్ది సూర్య ప్రకాష్, టిడిపి కార్యకర్తలు, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

విస్సన్నపేట టౌన్:

మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలను విస్సన్నపేట మండలంలో గురువారం ఘనంగా నిర్వహించారు. గాంధీబొమ్మ సెంటర్ లో పట్టణ అధ్యక్షుడు మర్రిబోయిన వెంకటేశ్వరరావు (చిన్నోడు) అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా నాయకులు నెక్కలపు శ్రీనివాసరావు(డాబా శ్రీను), ఆకుల రాధాకృష్ణ, కెవి.నాగేశ్వరరావు(వైభవ్), మురుగుల ప్రసాద్, షేక్ బహదూర్ భాషా, పలువురు నాయకులు పాల్గొన్నారు. పుట్రేలలో అరిగే శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కోటగిరి వాసుబాబు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు. తెల్లదేవరపల్లిలో రాయల సుబ్బారావు, కొండపర్వలో మట్టా వేణుగోపాలరావు, కలగరలో తుమ్మలపల్లి అనిల్, కొర్లమండలో కపులూరి రాజచంద్రమౌళి ఆధ్వర్యంలో లోకేష్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు పుట్రేల మారెమ్మ దేవస్థానంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు.

ఘంటసాల: మండల పరిధిలోని కొడాలి తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల సోదరులు ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. చౌదరి బాబు మాట్లాడుతూ అభివృద్ధికాంక్షకుడు విజన్ ఉన్న నాయకుడు అని, నారా లోకేష్‌తోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని ఆకాంక్షించారు ముందుగా మాజీ మొవ్వ మార్కెట్ యార్డ్ చైర్మన్ తుమ్మల జనార్ధన్ బాబు కేక్ కట్ చేయగా నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.

ఏ కొండూరు: మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను టిడిపి మండల అధ్యక్షులు గడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ఏ కొండూరులో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గడ్డి కృష్ణారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ ఆలవాల రమేష్ రెడ్డి మాట్లాడుతూ నారా లోకేష్ విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చారని ఐటీని అభివృద్ధి పరిచే విధంగా వివిధ కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకొని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి తన వంతు కృషి చేస్తున్నారని అన్నారు. మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వనపర్ల దేవిడ్ రాజు, పిన్నమనేని శ్రీనివాసరావు, బి.పీక్లా నాయక్, బి.భీమా నాయక్, సాదం నరసింహ యాదవ్, ఎం.హరిబాబు, మెర్ల తిరుపతి రావు, బెజవాడ శంకర్, జంగా కిషోర్, బి.గోపరాజు, ఎన్.రామకృష్ణ, షేక్ ఆదం షరీఫ్ పాల్గొన్నారు.

పెదపారుపూడి: మంత్రి నారా లోకేష్ పుట్టిన రోజు వేడుకలను పురస్కరించుకొని మండలంలోని వెంట్రప్రగడ టిడిపి కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినట్లు చలసాని ఒక ప్రకటనలో గురువారం తెలిపారు.

కూచిపూడి నాట్య కళాపీఠంను అభినందించిన న్యాక్ బృందం

విశాలాంధ్ర-కూచిపూడి: తెలంగాణ రాష్ట్రంలోని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బాచుపల్లిలోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం క్యాంపస్‌లో మూడు రోజులపాటు పరిశీలించిన న్యాక్ బృందం ఆంధ్రప్రదేశ్‌లోని కూచిపూడి, శ్రీశైలం, రాజమండ్రి పీఠాల నిర్వాహకులను సంబంధించిన పూర్తి వివరాలతో విశ్వవిద్యాలయంకు హాజరుకావాలని అధికారులు ఆదేశించారు. దీనితో కృష్ణా జిల్లాలోని కూచిపూడి శ్రీ సిద్దేంద్రయోగి నాట్య కళాపీఠం విద్యార్థుల వైస్ ప్రిన్సిపాల్‌తో హాజరయ్యారు. ఆ అధికారులు నాట్య కళాపీఠం పనితీరును పరిశీలించి ఆ ప్రాంగణాన్ని ప్రశంసించారని ఆ కళాపీఠం ప్రిన్సిపాల్ (పూర్తి అదనపు బాధ్యతలు)గా కొనసాగుతున్న శ్రీశైల పీఠం చరిత్ర, సంస్కృతి, పురావస్తు శాస్త్ర పీఠం పీఠాధిపతి (ఇన్చార్జి)డాక్టర్ ముసుగు శ్రీనివాసరావు వెల్లడించారు. ఆ విశ్వవిద్యాలయాన్ని పరిశీలించడానికి విచ్చేసిన ఐదుగురు బృందంతో కూడిన న్యాక్ అధికారులు ఆదేశాల మేరకు కూచిపూడి శ్రీసిద్దేంద్రయోగి నాట్యకళా పీఠం డిప్లమో, సర్టిఫికెట్ కోర్సు విద్యార్థినులు ఉప ప్రధానాచార్యులు డాక్టర్ చింతా రవి బాలకృష్ణ నేతృత్వంలో విశ్వవిద్యాలయం ప్రాంగణంలో "తరంగం"నృత్యాంశాన్ని ప్రదర్శించారని అలాగే నాట్య కళా పీఠంలో జరుగుతున్న వివిధ కోర్సులు, తరగతులు, హాజర వుతున్న విద్యార్థులకు సంబంధించిన వివరాలను ఎంపివి విద్యార్థులు నిర్వహించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తిలకించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆ బృందం నాట్య విద్యార్థులను, అధ్యాపకులను ప్రశంసిస్తూ నాట్య సేవలను కొనియాడారన్నారు. పిఎస్ తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య వెలిగండ్ల నిత్యానందరావు, రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు పర్యవేక్షణలో న్యాక్ బృందం పరిశీలనలు ముగిశాయని వెల్లడించారు. కూచిపూడి కళాపీఠం తరపున నిత్యానందరావును సత్కరించి కూచిపూడి నాట్యకళాపీఠాన్ని సందర్శించవలసినదిగా ఆహ్వానించినట్లు సమాచారం!!

దుర్మార్గపు పాలనపై లోకేష్ అలుపెరుగని పోరాటం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - బంటుమిల్లి : రాష్ట్ర ప్రజల రక్షణకోసం దుర్మార్గపు పాలనపై అలుపెరగని పోరాటం చేసిన మహానాయకుడు మంత్రి నారా లోకేష్ అని పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. మంత్రి నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో కూటమి నాయకుల సమక్షంలో భారీ కేక్‌ను కట్ చేశారు. నిరుపేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యకర్తల కోసం సంక్షేమ విభాగాన్ని ఏర్పాటుచేసి వారి కుటుంబాల సంక్షేమం కోసం బీమా పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. ప్రజాదర్బారుతో నిత్యం ప్రజల కష్టాలను తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే నిరుపేదల ఆకలి తీర్చేందుకు సొంత ఖర్చులతో అన్న క్యాంటీన్లను నడిపించారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి ,జనసేన ,బిజెపి నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - గుడివాడ : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలను ఎమ్మెల్యే వెనిగండ్ల రామ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం స్థానిక ఏలూరురోడ్డులోని టిడిపి కార్యాలయంలోని ప్రజావేదికలో నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఎన్‌టిఆర్ స్టేడియం కమిటి ఉపాధ్యక్షులు యలవర్తి శ్రీనివాసరావు, మాజీ అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబి, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడి నాగరాజు, ఆర్యవైశ్య సంఘ కార్పొరేషన్ డైరెక్టర్ గోకవరపు సునీల్, పట్టణ, రూరల్ మండలాల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీలతో కలిసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము లోకేష్ పుట్టినరోజు కేక్‌ను కట్ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం యువగళం పాదయాత్ర నిర్వహించిన లోకేష్ సత్తా ఏంటో ప్రపంచానికి తెలిసిందన్నారు. టిడిపి కోటి సభ్యత్వాలు నమోదు అవ్వడం లోకేష్ గొప్పతనమన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని టిడిపి, జనసేన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా నేతాజీ జయంతి

విశాలాంధ్ర - గుడివాడ : భవిష్యత్తు తరాలకు నేతాజీ సుభాష్ చంద్రబోస్ గొప్పతనాన్ని తెలిసేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని బిజెపి పట్టణ 2వ అధ్యక్షుడు మాచర్ల రామకృష్ణ(ఆర్.కె) అన్నారు. గురువారం స్థానిక కాకర్ల వీధిలోని ఆర్‌కె ఆధ్వర్యంలో చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలతో నివాళ్ళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్.కె మాట్లాడుతూ దేశ స్వతంత్ర సాధనలో చంద్రబోస్ సొంత ఆర్మీని స్థాపించి పోరాటం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అంగడాల సతీష్, గుడివాడ రూరల్ మండలం అధ్యక్షులు తేజ, ఎస్సీ మోర్చా నాయకులు దేవరపల్లి చిన్న, సీనియర్ నాయకులు శీలం శంకరరావు, రవి ప్రసాద్, గానుగుల రాజా, మహిళా మోర్చా నాయకురాలు గోపిక, రీటా, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

వివేకానంద పురస్కారం అందుకున్న బుద్ధప్రసాద్

విశాలాంధ్ర-అవనిగడ్డ: ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ "స్వామి వివేకానంద జీవన పురస్కారం-2025" అందుకున్నారు. గురువారం అనపర్తిలో రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ రామకృష్ణ మిషన్ - రాజమండ్రి అధ్యక్షులు స్వామి పరిజ్ఞేయానందజీ మహారాజ్, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా బుద్ధప్రసాద్ ఈ పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సత్కరించి పురస్కారం ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మండలి మాట్లాడుతూ మానవసేవే మాధవసేవే అని ప్రపంచానికి సాటిన మహనీయుడు స్వామి వివేకానంద అని అర్థ జనుల కన్నీళ్ళు తోడవటమే మన లక్ష్యం కావాలి అని వివేకానంద ఉద్బోధించారని అన్నారు వివేకానందుడి బోధనలు మనిషిలోని మానవత్వాన్ని మేల్కొలిపి దైవత్వాన్ని నిలిపి ఉంచుతాయని ఆయన మార్గంలో క్రమశిక్షణతో నడిచే వ్యక్తిత్వం అలవడి జన్మకు సార్థకత లభిస్తుందని అన్నారు. నేటి యువత వివేకానందుని సాహిత్యాన్ని విరివిగా చదవాలని సూచించారు. ఉత్తమ వ్యక్తిత్వాన్ని సంతరించుకొని సమాజానికి మార్గదర్శకులు కావాలన్నారు.

గ్రామంలో రహదారుల పరిశీలన

విశాలాంధ్ర-కూచిపూడి: మొవ్వ మండలం భట్ల పెనుమర్రు గ్రామంలో మండల పరిషత్ నిధులతో నిర్మించిన నాలుగు రహదారులను ఎంపీడీవో జే విమాదేవి, పంచాయితీ కార్యదర్శి వి.ప్రభుకుమార్‌తో కలిసి బుధవారం రాత్రి పరిశీలించి తనిఖీలు నిర్వహించారు. ఎంపీపీ కొండేటి ఇందిర స్వగ్రామమైన ఆ గ్రామానికి మండల పరిషత్ నిధులు నాలుగు లక్షల రూపాయలు కేటాయించగా నాలుగు రహదారులను అభివృద్ధిపరిచారు. అధికారులు, గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.

పట్టా రిజిస్ట్రేషన్ గడువు 31 వరకు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల నూతన భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్ నందు పాయకాపురం కాలనీస్, కొత్త రాజరాజేశ్వరి పేట ప్రాంతాలవారికి గతంలో నగరపాలక సంస్థ జారీ చేసిన పట్టాను రిజిస్ట్రేషన్ చేసేందుకు ఈనెల 31 చివరి తేదీ అని వీఎంసీ ఇంచార్జి కమిషనర్ డాక్టర్ డి.చంద్రశేఖర్ తెలిపారు. పాయకాపురం కాలనీస్, కొత్త రాజరాజేశ్వరి పేటలో 10 సంవత్సరాలు కంటే ఎక్కువ కాలం నుంచి నివసిస్తున్నవారు నగరపాలక సంస్థ జారీ చేసిన పట్టాను కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకునే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కేవలం గజం రూ.100కే రిజిస్ట్రేషన్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రధాన కార్యాలయంలో నూతన భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్‌లో జరుగుతుందని, రిజిస్ట్రేషన్‌కు వచ్చేన వారు తమతో పాటు ఇంటి పట్టా, లింక్ డాక్యుమెంట్స్, యజమాని ఆధార్ కార్డ్, ఇంటి పన్ను రసీదు, ఇద్దరు సాక్షులు వారి ఆధార్ కార్డులతో ఇళ్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని తెలిపారు.

విద్యుత్ సమస్యలపై అదాలత్

విశాలాంధ్ర-పెడన : విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ఈనెల 25వ తేదీన విద్యుత్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు పెడన సబ్ డివిజన్ ఏడీఈ సిహెచ్ ఆర్కే మాణిక్యాలరావు ఒక ప్రకటనలో తెలిపారు. మచిలీపట్నం ఈఈ జి గోవిందరావు ఆదేశాల మేరకు పెడన తోటములలోని పెడన ఫంక్షన్ హాల్ నందు శనివారం ఉదయం 10:30 నిమిషాల నుంచి మధ్యాహ్నం 1: 30 నిమిషాల వరకు సదస్సు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి వినియోగదారుల గ్రీవెన్స్ రెడ్రెస్ల్ ఫోరం చైర్మన్ ఎన్ విక్టర్ ఇమ్మానియేల్ హాజరవుతారు అన్నారు. పెడన సబ్ డివిజన్లోని పెడన, బంటుమిల్లి, కృతి వెన్ను మండలాల పరిధిలోని విద్యుత్ వినియోగదారులు విద్యుత్ అంతరాయం, హెచ్చుతగ్గులు,మీటరు,బిల్లులు, ఇతర విద్యుత్ సమస్యలను లిఖితపూర్వక అర్జీ ద్వారా సదస్సులో అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు.

సామ్‌సంగ్ నుంచి గెలాక్సీ ఎస్ 25 సిరీస్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): సామ్‌సంగ్ తమ తాజా గెలాక్సీ ఎస్ 25 అల్ట్రా , గెలాక్సీ ఎస్ 25 ప్లస్ గెలాక్సీ ఎస్ 25 స్మార్ట్‌ఫోన్‌లను విడుదల చేసినట్లు వెల్లడించింది. ఇవి సామ్‌సంగ్ ఇప్పటివరకు సృష్టించిన అత్యంత సహజమైన మరియు సందర్భోచిత మొబైల్ అనుభవాలతో నిజమైన ఏఐ సహచరుడిగా నూతన ప్రమాణాన్ని నెలకొల్పాయి. "ప్రతి ఒక్కరూ తమ పరికరాలతో మరింత సహజంగా, సౌకర్యవంతంగా సంభాషించడానికి సహాయపడటానికి గెలాక్సీ ఏఐని అభివృద్ధి చేశాం. అదే సమయంలో వారి గోప్యత సురక్షితంగా ఉందని విశ్వసిస్తున్నాం" అని సామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్ మొబైల్ ఎక్స్పీరియన్స్ బిజినెస్ ప్రెసిడెంట్, హెడ్ టిఎం రోహ్ అన్నారు.

విశాలాంధ్ర

ఘనంగా సీతారాముల కళ్యాణం

విశాలాంధ్ర - గుడివాడ : స్థానిక కుమ్మరి చెరువు వద్ద వేంచేసి ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవస్థానంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం దుబా రాజేష్ ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో గురువారం కన్నుల పండుగగా నిర్వహించారు. అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రతిష్ఠ జరిగి సంవత్సరం పూర్తయిన సందర్భంగా భక్తుల సహకారంతో సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించి, సుమారు 8,000 మంది భక్తులకు అన్నదానం నిర్వహించినట్లు కమిటీ సభ్యుడు దుబా రాజేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఉపాధ్యక్షులు యలవర్తి శ్రీనివాసరావు, పిహెచ్‌బి అధ్యక్షురాలు కుమారి, కోరాళ్ళ శ్యామ్, సభ్యులు పెద్ది రమణ, కుందనాల జగదీష్, సత్యనారాయణ, అద్దంకి మురళి, శ్రీకాంత్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర-విజయవాడ: నగరంలోని చుట్టుగుంట ప్రాంతంలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎఈ బి వెంకట్రావు తెలిపారు. శుక్రవారం ఉదయం 8 నుండి 10 గంటలకు వరకు గురువారం ఉదయం 8 గంటల నుండి 10.00 గంటల వరకు సూర్యారావుపేట సెక్షన్ పరిధిలోని చుట్టుగుంట సబ్ స్టేషన్, 11కెవి ఎస్ఆర్ఆర్ కాలేజీ ఫీడర్ పరిధిలోని విద్యుత్ లైన్ల మరమ్మత్తులు మరియు సర్దుబాటు చేయడం వలన విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని వినియోగదారులు సహకరించాలని కోరారు. చుట్టుగుంట లయన్స్ క్లబ్ రోడ్, రామాలయం వద్ద కొండ ప్రాంతం, బిఎస్ఎన్ఎల్ క్వార్టర్స్, ఎస్‌బిఐ బిల్డింగ్, మారుతీ నగర్ వెంకటేశ్వరావు వీధి, మారుతీ నగర్ ఏలూరు రోడ్, మైహోం అపార్ట్మెంట్స్, ఎస్ఆర్ఆర్ కాలేజీ ప్రాంతం, కాలేజీ వెనుక కాలువ గట్టు, మాచవరం పాత మలేరియా ఆఫీస్ రోడ్, హిందీ కాలేజీ రోడ్, దుగ్గిరాల బలరామ కృష్ణయ్య వీధి ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తారని ఎఈ తెలిపారు.

ఫ్లోరైడ్ వాటర్‌తో కిడ్నీ వ్యాధులు

- ఓవర్‌హెడ్ ట్యాంక్ సంపు పనులు పూర్తి చేయాలి
- సీహెచ్ కోటేశ్వరరావు డిమాండ్

విశాలాంధ్ర-విజయవాడ: దీర్ఘకాలంగా ఫ్లోరైడ్ వాటర్‌తో కిడ్నీ వ్యాధులు ప్రభావం కారణంగా ఏ కొండూరు ప్రాంత ప్రజలు భయాందోళనలో ఉన్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్ కోటేశ్వరరావు అన్నారు. ఈ ప్రాంతంతో గ్రామీణ రక్షిత మంచినీటి పథకం ద్వారా కృష్ణా నీటిని అందించే ప్రక్రియకు ఎదురవుతున్న అడ్డంకులను తొలగించి పైపులైన్ నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ సీపీఐ, వ్యవసాయ కార్మిక సంఘాలతో పాటు వివిధ రాజకీ పార్టీలు సుదర్ఘ పోరాటాలు ఫలితంగా జలజీవన్ పథకం క్రింద రెడ్డిగూడెం మండలం కుదప గ్రామంలో కొండ గుట్టపై ఓవర్ హెడ్ ట్యాంక్ సంపు నిర్మాణ పనులు పూర్తై పంప్ హౌస్ పనులు చురుకుగా సాగుతున్నాయని తెలిపారు. మెయిన్‌లైన్ పనులు పూర్తి అయినప్పటికీ అటవీశాఖ అభ్యంతరంతో కిలోమీటరున్నర మేర యన్‌యస్‌పి కాలువలకు రెండుచోట్ల రియలన్స్, గెయిల్, హెచ్‌పిసియల్, ఐఓసియల్ సంస్థలు నిర్మిస్తున్న పైపులైన్లకు అనుమతులు రావాల్సి ఉందని తెలిపారు. అనుమతులు రావడంలో జాప్యం జరగడంతో పథకం పూర్తిస్థాయి అమలకు ప్రశ్నార్థకంగా మారుతుందని చెప్పారు. ప్రభుత్వం జోక్యం చేసుకుని పెండింగ్‌లో ఉన్న అనుమతులు రావడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

చేనేత సమస్యలు పరిష్కరించాలని ధర్నా

విశాలాంధ్ర-పెడన: చేనేత సమస్యలు పరిష్కరించాలని, కార్మికులను ఆదుకోవాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా జిల్లా చేనేత జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కార్యాలయాల వద్ద ఈనెల 24న జరిగే ధర్నాలో భాగంగా కృష్ణా జిల్లా ఏడి కార్యాలయం వద్ద ఉదయం 10 గంటలకు ధర్నా జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా కమిటీ ఓ ప్రకటనలో తెలియజేశారు. చేనేత రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో రూ.2000 కోట్లు కేటాయించాలని చేనేతపై జీఎస్టీ పూర్తిగా రద్దు చేయాలని లేదా రియంబర్స్మెంట్ అమలు జరపాలని చేనేత కార్మికులకు 200 యూనిట్ల ఉచిత కరెంటును వెంటనే జీవో విడుదల చేయాలని సహకార సంఘాలకు చెల్లించాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని, 30% రిబేట్ సంవత్సరం మొత్తం కొనసాగించాలని నేతన్ననేస్తం మగ్గం నేస్తున్న ప్రతి చేనేత కార్మికునికి ఇవ్వాలని బోగస్ చేనేత సహకార సంఘాల రద్దు చేయాలని తదితర డిమాండ్ల సాధన కోసం జరిగే ఈ ధర్నా కార్యక్రమాల్లో చేనేత కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో చేనేత సీనియర్ నాయకులు సజ్జ నాగేశ్వరావు, జిల్లా కార్యదర్శి గోరు రాజు జిల్లా అధ్యక్షులు వాసా గంగాధరరావు పాల్గొన్నారు

ఘనంగా నేతాజీ జయంతి

విశాలాంధ్ర-వీరులపాడు: మండలంలో జయంతి, పెద్దాపురం గ్రామాలో నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో నేతాజీ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు బీధిరాల భారత రెడ్డి నేతాజీ విగ్రహానికి పూలమాల వేసి, స్వాతంత్ర సమరంలో నేతాజీ స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని చిత్తరంజన్ దాస్ శిష్యుడుగా, అనేక పోరాటాలలో పాల్గొని అనంతరం జరిగిన పరిణామాలతో గాంధీతో వచ్చిన సైదాంతిక విభేదాలతో ఇండియన్ నేషనల్ ఆర్మీ(ఆజాద్ హింద్ ఫౌజ్)ని స్థాపించి తనదైన శైలిలో ఉద్యమాన్ని నడిపారని అన్నారు. పెద్దాపురం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో నిమ్మల రాజేంద్ర మాట్లాడుతూమొట్టమొదటి ప్రపంచ యుద్ధంలో పట్టుబడిన భారతీయ యుద్ధ ఖైదీలను విదేశీ జైళ్ళ లో ఉన్న వారిని విడిపించి వారికి సైనిక శిక్షణ ఇచ్చి, వారిని జపాన్ జర్మనీ సహకారంతో భారతదేశంలోని బ్రిటిష్ వారిని ఇంఫాల్ వరకు పాలద్రోలి జాతీయ జాతీయ జెండాను ఎగరవేసి భారతీయుల సత్తా వారికి తెలిసే టట్లు చేసిన ధీరోదాత్తులని కొనియాడారు. ఫార్వర్డ్ బ్లాక్ పార్టీని నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్థాపించి స్వాతంత్ర ఉద్యమాన్ని ముందుకు నడిపారని అన్నారు. జన్మదిన వేడుకలే గానీ వర్ధంతులు లేని నేత ఒక సుభాష్ చంద్రబోస్ మాత్రమే, అని పలువురు వక్తలు పేర్కొన్నారు.

ఎన్‌జీవోస్ అసోసియేషన్ టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - గుడివాడ : సీఎం చంద్రబాబు నాయుడి సారథ్యంలో స్వర్ణాంధ్రప్రదేశ్ దిశగా సాగుతున్న రాష్ట్రానికి ఉద్యోగ, ఉపాధ్యాయులు అండగా నిలవాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గురువారం స్థానిక రాజేంద్రనగర్‌లోని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము స్వగృహంలో కృష్ణాజిల్లా ఎన్జీవో అసోసియేషన్ ఆధ్వర్యంలో 2025 సంవత్సర టేబుల్ క్యాలెండర్‌ను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవోస్ అసోసియేషన్ గుడివాడ అధ్యక్షులు కేపి రావు, ప్రధాన కార్యదర్శి జి.రాజేంద్రప్రసాద్, కృష్ణాజిల్లా అసోసియేట్ అధ్యక్షుడు షేక్ ఫరీద్ భాష, మహిళా ఉపాధ్యక్షురాలు నిర్మలఫ్లోరెన్స్, సంయుక్త కార్యదర్శిలు వెంకట్రావు, మనోజ్, కోశాధికారి పి.వి.ఆర్ ప్రసాద్, అసోసియేషన్ సభ్యులు కోటేశ్వరరావు, శ్రీనివాస్, మహేష్, సోమశేఖర్, మహంకాళి, రమేష్ పాల్గొన్నారు.

లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-అవనిగడ్డ: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు అవనిగడ్డ మండలంలో ఘనంగా జరిగాయి.. తెలుగుదేశం నాయకుడు, ఎన్నారై పారిశ్రామికవేత్త బొబ్బా గోవర్ధన్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కేకు కత్తిరించి వేడుకలు ప్రారంభించగా తెలుగుదేశం నేతలు కొల్లూరు వెంకటేశ్వరరావు, బండే కనకదుర్గ, కర్రా సుధాకర్, మొఘల్ మోరాద్ బేగ్, పరుచూరి దుర్గాప్రసాద్, ఘంట సాల రాజమోహనరావు, రత్తయ్య,విశ్వనాదపల్లి పాప, మెదికొండ విజయ్, కోట సాయి, తుమాటి ప్రసాద్, అడపా శ్రీను, తదితరులు పాల్గొన్నారు.. అనంతరం బొబ్బా గోవర్ధన్, పార్టీ నేతలు అవనిగడ్డ ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు రొట్టెలు పళ్ళు పంపిణీ చేశారు.

సూర్యఘర్ సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర, విస్సన్నపేట టౌన్: ప్రభుత్వం ప్రకటించిన సూర్యఘర్ పథకాన్ని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు. గురువారం విస్సన్నపేటలో పథకంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో తహశీల్దారు కె.లక్ష్మీకల్యాణి, ఎంపీడీవో సిహెచ్.చిన్నరాట్నాలు, విద్యుత్‌శాఖ ఏఈ ఎస్.విజయభాస్కర్, వెలుగు ఏపీఎం జమలయ్య, పలువురు మహిళలు పాల్గొన్నారు.

హెల్మెట్ పెట్టుకునేలా తల్లిదండ్రులు పర్యవేక్షించాలి

విశాలాంధ్ర - గుడివాడ : ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు వాహనం ఉన్న వారు అయితే తప్పని సరిగా ప్రాణ రక్షణకు ఉపయోగ పడే హెల్మెట్ పెట్టుకునేలా చూడలని రవాణ శాఖ మోటారు వెహిల్ ఇన్‌స్పెక్టర్ ఎం.సంగీతరావు అన్నారు. గురువారం స్థానిక ఎస్‌పిఎస్ ఉన్నత పాఠశాలలో రవాణ శాఖ అధ్వర్యంలో రహదారి భద్రత ప్రచార వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు హెల్మెట్ ధరించకుండ ఉండటం సెల్‌ఫోన్‌తో వాహనం నడిపితే జరిగే నష్టాలపై 2టౌన్ సి.ఐ నాగదుర్గప్రసాద్‌తో కలసి వెహిల్ ఇన్‌స్పెక్టర్ సంగీతరావు మాట్లాడుతూ ఆర్‌టిఓ నిమ్మగడ్డ శ్రీనివాస్ అదేశాల మేరకు రహదారి భద్రతపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్న తెలిపారు. పెద్ద వాహనలు ఉన్నవారు తప్పని సరిగా సీట్ బెల్ట్ పెట్టుకోవలన్నారు. బస్సులో ప్రయాణం భద్రతో ఉంటుందని, హెల్మెట్ ధరించడం ప్రాణానికి పూర్తి రక్షణ అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ రత్నరాజు, ఎస్ఐ గోవర్ధనరావు, పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్, పిఇటి మడకా ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

మరణం లేని మహనీయుడు సుభాష్ చంద్రబోస్

విశాలాంధ్ర - జగ్గయ్యపేట : స్వాతంత్ర్యోద్యమానికి సాయుధ శక్తినిచ్చి జై హింద్ అని ముందుకు నడిపించిన ధీరోదాత్తుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి జగ్గయ్యపేట పట్టణంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) నివాసంలో స్థానిక నేతలతో కలిసి ఎమ్మెల్యే తాతయ్య నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయన మాట్లాడుతూ జననం తప్ప మరణం లేని మహనీయుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని, దేశ స్వాతంత్రం కోసం ఆయన చేసిన సేవలు అమూల్యమైనవని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ, 22వ వార్డు కౌన్సిలర్ గొట్టే నాగరాజు, నీటి సంఘం మాజీ అధ్యక్షులు యానాల గోపీచంద్, కాసినేని బుజ్జిబాబు, గుమ్మ వెంకటేష్, ఏలూరి క్రాంతి, బసవయ్య సలీం, షబ్బు తదితరులు పాల్గొన్నారు.

డాక్యుమెంట్స్ పోయినవి

గుంటూరు జిల్లా, తాడికొండ మండలం, రావెల గ్రామ కాపురస్తురాలు సింహాద్రి ఆదిలక్ష్మి, భర్త సింహాద్రి చెన్నారెడ్డి. వయస్సు 64 సం॥లు. కలిగిన గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్ నెం. 1634/1999కు ది.22-01-2025 నాడు మధ్యాహ్నం 2 గం॥ల సమయంలో మచిలీపట్నం నుండి విజయవాడకు ఆర్టీసీ బస్సు నందు ప్రయాణం చేస్తుండగా విజయవాడ గుణపతి సచిదానంద ఆశ్రమం ప్రాంతానికి వచ్చి దిగి చూసుకొనగా పై డాక్యుమెంట్స్ కనిపించలేదు. ఎంత వెతికినా అవి దొరకలేదు. ఎవరికైనా దొరికినచో పై తెలిపిన అడ్రస్‌కు గాని ఈ క్రింది ఫోన్ నెం. 7036999050కు తెలియపరచగలరు.

ప్రకటన

నా క్లయింట్ అయిన పరుచూరి వెంకట దిలీప్, తండ్రి పి.శ్రీనివాసులు, నివాసం డోర్.నెం. 8-47, ట్రాన్స్‌ఫార్మర్ రోడ్డు, ప్రసాదంపాడు, విజయవాడ, ఎన్టీఆర్ జిల్లా వారి నుండి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా...

నా క్లయింట్ పై తెలిపిన వారి యింటి వద్ద నుండి న్యూ గవర్నమెంట్ హాస్పటల్ సెంటరుకు వాహనము మీద ది. 20-01-2025వ తేదీన షుమారు ఉదయం 11.గం॥ సమయంలో తన ఎడ్యుకేషనల్ సర్టిఫికెట్స్ జిరాక్స్ తీసుకొను నిమిత్తం ప్రయాణం చేయుచుండగా మార్గ మధ్యలో తన సర్టిఫికెట్స్ ఉన్న కవరు పోయినది. సదరు ప్రాంతములో వెతికినను దొరకలేదు. సర్టిఫికెట్స్ వివరములు (1) ఎస్.ఎస్.సి. ఒరిజినల్ సర్టిఫికెట్ రోల్ నెం. 2112112477 (2) ఇంటర్ మీడియట్ ఒరిజినల్ సర్టిఫికెట్ రిజిస్టరు నెం. 2305235793.

కావున సదరు సర్టిఫికెట్స్ ఎవరికైనను దొరికినచో ఈ క్రింది అడ్రస్సునకు తెలియజేయవలసినదిగా మిక్కిలి కోరుచున్నాము.

వి. ఉదయభాను, B.L., J.D.C.
అడ్వకేట్ & నోటరీ
డోర్.నెం. 40-9-54, కళానగర్,
విజయవాడ - 520 010
విజయవాడ, తేది : 23-01-2025

ప్రకటన

ఎన్టీఆర్ జిల్లా విజయవాడ, కృష్ణలంక, బాలుని చిమ్మన్న స్ట్రీట్, బాలాజీ నగర్ డోర్ నెం. 61-7/3-4/2రు కాపురస్తులు గాజుల నాగబాబు గారి కుమారుడు గాజుల కళ్యాణ్ బాబు గారు తెలియజేయునది ఏమనగా.. ది 27-05-2010వ తేదీ శ్రీ పటమట సబ్ రిజిస్టర్ వారి ఆఫీసు విక్రయ దస్తావేజు నెం:2973/2010కు గా రిజిస్టర్ పొంది రీ సర్వే నంబర్. 38/2బి డోర్ నెం. 61-7/4-5/4రు దాఖలా వ. గ. 116.0 ల స్థలమున్ను, సదరు స్థలము నందలి గ్రౌండ్ ఫ్లోర్‌గా గల ఆర్‌సిసి బిల్డింగు ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిని మా క్లయింట్ క్రయమును పొందుటకు ఒప్పందము కుదుర్చుకొని కొంత సొమ్ము బయానాగా చెల్లించి త్వరలో మా క్లయింట్ పేరున గాని వారు కోరిన వారి పేరున గాని రిజిస్టరు దస్తావేజును వ్రాసుకొనబోవుచున్నారు కావున ఈ దిగువ షెడ్యూల్ దాఖలు ఆస్తి పై ఎవరికి ఎట్టి ఆక్షేపణలు క్లెయిములు మైనర్ హక్కులు వారసత్వపు హక్కులు మరియు ఏ ఇతర అభ్యంతరములు ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన తేదీ లగాయతూ 7రోజుల లోపుగా చేరునట్లుగా ఎకనాలెడ్జ్మెంట్ గల రిజిస్టరు పోస్టు ద్వారా మా చిరునామాకు తెలియపరచవలయును అట్లు గడువు తేదీ లోపు ఎట్టి అభ్యంతరములు ఆక్షేపణలు వగైరాలు లేనియెడల దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తి నిర్వివాదమైన ఆస్తిగా పరిగణించి మా క్లయింట్ క్రయమును పొందుదురు గడువు తేదీ దాటి వచ్చు ఆక్షేపణలు క్లెయిములు అభ్యంతరములు వగైరాలు మా క్లయింట్‌ను బద్దులను చేయజాలవని ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

షెడ్యూల్:- ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రిజిస్ట్రార్ వారి యిలాకా రీ సర్వే నెం.38/2బి మునిసిపల్ వార్డు నెం:29/1, అసెస్మెంట్ నంబర్: 232344 డోర్ నెం: 61-7/4-5/4 దాఖలా వ. గ. 116.0 ల స్థలమును సదరు స్థలము నందలి గ్రౌండ్ ఫ్లోర్‌గా గల ఆర్ సి సి బిల్డింగు.

అబ్దుల్ నజీర్, B.A., L.L.B.,
అడ్వకేట్
సనత్‌నగర్, కానూరు
సెల్ : 9912766935

CHANGE OF NAME

I, KANNA SWAMY LAKSHMI (Old Name), W/o. KRISHNA NARAYANA Resident of D.No.12-12-19, Padi Street Gandhi Hill, Islampeta, Vijayawada, NTR District, A.P. I have changed my name as KANDA SARADA (New Name), W/o. KRISHNA NARAYANA. I say, I shall be known as KANDA SARADA (New Name) for all purposes herein after.

రాష్ట్రానికి రూ.లక్షల కోట్ల పెట్టుబడులు చంద్రబాబుతోనే సాధ్యం: మంత్రి

విశాలాంధ్ర-విజయవాడ: ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చొరవతోనే రాష్ట్రానికి లక్షల కోట్లు పెట్టుబడులు వస్తున్నాయని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచారశాఖ మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు. గురువారం జిల్లాలోని చందర్లపాడు మండలం గుడిమెట్ల గ్రామ పరిధిలో రూ. 51 లక్షలతో పూర్తిచేసిన పలు అభివృద్ధి పనులను మంత్రి, స్థానిక ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలసి ప్రారంభించారు. తొలుత గుడిమెట్ల శివారు లక్ష్మీపురంలో హౌసింగ్ కాలనీ వరకు జిల్లా ప్రజాపరిషత్ నిధులు రూ. 15 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డును ప్రారంభించారు. అనంతరం పలు సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో పెట్టుబడులో పెట్టేందుకు గూగుల్, టీసీఎస్, రిలయెన్స్ వంటి పెద్ద సంస్థలతో చేసిన చర్చలు ఫలిస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలతో పాటు అభివృద్ధికి సమాన ప్రాధాన్యమిస్తోందని తెలిపారు. విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని గాడిన పెట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషిచేస్తోందని వివరించారు. యువ నేత లోకేష్ రాత్రనక పగలనకా కష్టపడుతున్నారని పేర్కొన్నారు. పల్లెల్లో పండగ వాతావరణం కనిపిస్తోందని, రహదారులు, డ్రైనేజీ తదితర వ్యవస్థలను ఆధునికీకరించడం వల్ల ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తున్నాయని తెలిపారు.

వాహన చట్టాలపై అవగాహన అవసరం: డీసీపీ

విశాలాంధ్ర-విజయవాడ: వాహనాలను నడిపేటప్పుడు మనస్సు శరీరం ఒకటిగా చేసుకుంటూ వాహనం నడపడంపై దృష్టి పెట్టాలని డిసిపి కృష్ణమూర్తి సూచించారు. కానూరులోని వి ఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజీలో "లార్డ్ అర్బన్ ఏరియా ట్రాఫిక్ వాలంటీరింగ్ వారోత్సవాల ముగింపు కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారు నడిపేవారు సీట్ బెల్ట్ ని ధరించే నడపాలన్నారు. హెల్మెట్ సీట్ బెల్ట్ ధరించని వాహనదారులపై కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. డీటీసీ ఎ.మోహన్ మాట్లాడుతూ రోడ్డు భద్రతపై విద్యార్థి దశలోనే అవగాహన కల్పించాలని అప్పుడే ట్రాఫిక్ నిబంధనలపై ప్రతి ఒక్కరుకు అవగాహన పెరుగుతుందని అన్నారు. కళాశాలలో కూడా రోడ్డు భద్రతపై విద్యార్థుల్లో అవగాహన కల్పించే విధంగా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ వాహనాలను నడపాలన్నారు. నెహ్రూ యువ కేంద్రం జిల్లా యువ అధికారి సుంకర రాము మాట్లాడుతూ రోడ్డు భద్రత వారోత్సవాలు ఈ నెల 17 నుండి 23 వరకు అర్బన్ ఏరియా ట్రాఫిక్ వాలంటరింగ్ ప్రోగ్రాం ను నిర్వహించమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ధృవీకరణ పత్రాలను అందజేశారు. మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శివరామ గౌడ్, పెనమ లూరు సబ్ ఇన్స్పెక్టర్ లంక సురేష్, ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారి కోళ్ల నరేంద్ర, మై భారత్ వాలంటీర్స్ , ఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజ్ ఎన్ఎస్ ఎస్ యూనిట్ విద్యార్థులు, విజయ ఫార్మసిటికల్ సైన్సెస్ ఫర్ ఉమెన్ కాలేజీ ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులు పాల్గొన్నారు.

విదేశీగడ్డపై చంద్రబాబు ఎక్స్.ఒ

జర్మన్, ఫ్రెంచ్ భాషల్లో ఆవిష్కరించిన చంద్రబాబు

విశాలాంధ్ర-విజయవాడ: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై వెలువడిన చంద్రబాబు ఎక్స్.ఒ పుస్తకం జర్మన్, ఫ్రెంచ్ భాషలలోకి అనువాదం అయింది. దావోస్‌లో వరల్డ్ ఎకానమిక్ ఫోరం సదస్సుకు వెళ్ళిన చంద్రబాబు జ్యూరిచ్‌లో యూరోపియన్ తెలుగు డయాస్పోరా సమావేశంలో ఈ పుస్తకాలను ఆవిష్కరించారు. భారత దేశానికి చెందిన ఒక రాజకీయ నాయకునికి సంబంధించి విదేశీ భాషలోకి అనువాదితమై, విదేశీ స్విట్జర్లాండ్‌లో ఆవిష్కారం జరుపుకోవటం అరుదైన ఈ ఘనత చంద్రబాబుకే దక్కింది. గుంటూరుకు చెందిన సీనియర్ పాత్రికేయుడు డాక్టర్ శాఖమూరు శ్రీనివాసప్రసాద్, ఎపి రెరా మాజీ ఛైర్మన్ డాక్టర్ రామనాథ్ వెలమాటి ప్రేరణతో రచించిన ఈ పుస్తకాన్ని నేక్స్ టెల్ మెటా సిఈఓ శ్రీకాంత్ మిక్కిలినేని ప్రచురించి ఉచితంగా పంపిణీ చేశారు. తొలుత తెలుగులో ముద్రితమైన ఈ పుస్తకం దేశ, విదేశాలలో బహుళ ప్రజాదరణ పొందింది. అనంతరం ఇంగ్లీషు, హిందీ భాషలలోకి అనువాదం జరిగింది. తాజాగా జర్మనీలో నివసించే ప్రవాసాంధ్రుడు తిట్టు మద్దిపట్ల సహకారంతో జర్మన్, ఫ్రెంచ్ భాషలలోకి అనువాదితం అయింది. ఇప్పటివరకు పలు తెలుగు పుస్తకాలు విదేశీ భాషలలోకి అనువాదం జరిగినప్పటికీ, చంద్రబాబు అనంత భావజాలాన్ని ఈ పుస్తకంలో వివరించారు. ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో చంద్రబాబు నాయుడు తో పాటు రాష్ట్రమంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు.

24 నుంచి నేషనల్ స్కూల్ గేమ్స్ సెపక్ తాక్రా టోర్నమెంట్

విశాలాంధ్ర - విజయవాడ స్పోర్ట్స్ : 68 వ నేషనల్ స్కూల్ గేమ్స్ సెపక్ తాక్రా %ఖ%-14 బాలబాలికల టోర్నీ మెంట్ 2024-2025ను ఈ నెల 24 నుండి 27 వరకు కేబీసీ జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్ పటమటలో జరుగుతాయని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఏపీ కార్యదర్శి భానుమూర్తి రాజు గురువారం తెలిపారు.. ఈ సందర్భంగా పటమట స్కూల్లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఏపీ కార్యదర్శి భానుమూర్తి రాజు పాత్రికేయులతో మాట్లాడుతూ ఫ్లడ్ లైట్స్ వెలుగులో టోర్నమెంట్ నిర్వహణ, రెండు ఫ్లడ్ లైట్ కోర్టులతో సహా మొత్తం నాలుగు కోర్టులు సిద్ధం ఇందుకోసం సన్నద్ధం చేశారన్నారు. ఇందుకోసం విజయవాడ నగరం ఆతిథ్యం ఇవ్వడానికి సిద్ధం గా ఉందన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, ఉమ్మడి కృష్ణాజిల్లా శాఖ సంయుక్తంగా ఈ టోర్నమెంట్ ను నిర్వహిస్తున్నాయన్నారు. 12 రాష్ట్రాలు పాల్గొనే ఈ టోర్నమెంట్ కోసం నాలుగు కోర్టులు సిద్ధం గా ఉన్నాయన్నారు. దీనిలో ఫ్లడ్ లైట్లతో కూడిన రెండు కోర్టుల్లో లీగ్ కమ్ నాకౌట్ పద్ధతిలో మ్యాచ్ లు నిర్వహిస్తున్నారన్నారు. మైదానంలో 12 రాష్ట్రాలకు చెందిన టీమ్స్ ప్రాక్టీస్ ను ప్రారంభించాయన్నారు. పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ వి. విజయరామ రాజు, సమగ్రశిక్షా రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ బి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో టోర్నీ సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు.

ఎస్సీ,ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా డానియల్

విశాలాంధ్ర, విజయవాడ (గాంధీనగర్) : ఎస్సీ,ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తనను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారని బిఎస్పీ పార్టీ నగర కమిటీ కన్వీనర్ పి.డానియల్ తెలిపారు. గురువారం మంగళగిరి అంబేద్కర్ విగ్రహం వద్ద ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ మండల సమావేశం బుల్ల రాజారావు ఆధ్వర్యంలో నిర్వహించారన్నారు. అనంతరం పలువురు నాయకులు ఆయనను అభినందించారు.

IN THE COURT OF HON'BLE PRL. SENIOR JUDGE, KURNOOL

I.A.No.386/2024 in O.S. No: 153/2011

Mohammad Babu Saheb

- అర్జీదారు /వాది

-Vs-

Smt. Shahina Begum @ Shahina Sulthana.

- రెస్పాండెంట్స్ /ప్రతివాదులు

ORDER XXII RULE 4 OF C.P.C. R/W RULE 28 OF A.P. CIVIL RULES OF PRACTICE

7, 8వ రెస్పాండెంటులకు నోటీసులు

(R.7) Shaik Chandani,
W/o Late Noorullah @ Babu Muslim, R/o D.No.44-14-21/14, Hanuman Nagar, Gundala Vijayawada.

(R.8) Rafi S/o Late Noorullah @ Babu, Muslim, R/o D.No.44-14-21/14, Hanuman Nagar, Gundala, Vijayawada.

పై దావాలో 2వ ప్రతివాది అగు లేటు శ్రీమతి జంషీద్ గారు మరణించినందున వారి వారసులను దావాలో చేర్చుటకు గాను కోరుతూ ఈ అర్జీని దాఖలు చేసినారు. పై కోర్టు వారు పై కేసులో 7, 8వ రెస్పాండెంట్లయిన మీ హాజరు నిమిత్తం **06-02-2025వ తేదీన ఉదయం 10.30 గంటలకు** వాయిదా వేసివున్నారు. పై దావా మరియు అర్జీకి సంబం ధించి మీకు ఏమైన ఆక్షేపణలు వున్న యెడల **06-02-2025 ఉదయం 10.30** గంటలకు పై కోర్టు ఎదుట మీరు ఖుద్దున కానీ, మీ వకీలు గారి ద్వారా కానీ, హాజరై మీకు ఏమైన అభ్యంతరాలు వున్న యెడల తెలుపుకోవలెను, లేని యెడల పై కోర్టు వారు పై అర్జీని మీ పరోక్షములో తీర్మా నించుదురని తెలియజేయడమైనది.

కోర్టువారి ఉత్తర్వుల మేరకు

వాయిదా : 06-02-2025

యం.డి.వి.జోగయ్య శర్మ
అర్జీదారు/వాది పరం న్యాయవాది, కర్నూలు

IN THE COURT OF HON'BLE PRL. SENIOR JUDGE, KURNOOL

I.A.No.388/2024 in O.S. No: 153/2011

Mohammad Babu Saheb

- అర్జీదారు /వాది

-Vs-

Smt. Shahina Begum @ Shahina Sulthana.

- రెస్పాండెంట్స్ /ప్రతివాదులు

RDER XXII RULE 4 OF C.P.C. R/W RULE 28 OF A.P. CIVIL RULES OF PRACTICE

7,8 వ రెస్పాండెంటులకు నోటీసులు

(R.7) Shaik Chandani,
W/o Late Noorullah @ Babu Muslim, R/o D.No.44-14-21/14, Hanuman Nagar, Gundala Vijayawada.

(R.8) Rafi S/o Late Noorullah @ Babu, Muslim, R/o D.No.44-14-21/14, Hanuman Nagar, Gundala Vijayawada.

పై దావాలో 6వ ప్రతివాది అగు లేటు శ్రీమతి ముంతాజ్ గారు మరణించినందున వారి వారసులను దావాలో చేర్చుటకు గాను కోరుతూ ఈ అర్జీని దాఖలు చేసినారు. పై కోర్టు వారు పై కేసులో 7,8, వ రెస్పాండెంట్లయిన మీ హాజరు నిమిత్తం **06-02-2025వ తేదీన ఉదయం 10.30** గంటలకు వాయిదా వేసివున్నారు. పై దావా మరియు అర్జీకి సంబంధించి మీకు ఏమైన ఆక్షేపణలు వున్న యెడల **06-02-2025 తేదీ ఉదయం 10.30** గంటలకు పై కోర్టు ఎదుట మీరు ఖుద్దున కానీ, మీ వకీలు గారి ద్వారా కానీ హాజరై మీకు ఏమైన అభ్యంతరాలు వున్న యెడల తెలుపుకోవలెను, లేని యెడల పై కోర్టు వారు పై అర్జీని మీ పరోక్షములో తీర్మానించుదురని తెలియజేయడమైనది.

కోర్టువారి ఉత్తర్వుల మేరకు

వాయిదా : 06-02-2025

యం.డి.వి.జోగయ్య శర్మ
అర్జీదారు/వాది పరం న్యాయవాది,కర్నూలు

IN THE COURT OF HON'BLE PRL. SENIOR JUDGE, KURNOOL

I.A.No.387/2024 in O.S. No: 153/2011

Mohammad Babu Saheb

- అర్జీదారు /వాది

-Vs-

Smt. Shahina Begum @ Shahina Sulthana.

- రెస్పాండెంట్స్ /ప్రతివాదులు

RDER XXII RULE 4 OF C.P.C. R/W RULE 28 OF A.P. CIVIL RULES OF PRACTICE

7,8 వ రెస్పాండెంటులకు నోటీసులు

(R.7) Shaik Chandani,
W/o Late Noorullah @ Babu Mus lim, R/o D.No.44-14-21/14, Hanuman Nagar, Gundala Vijayawada.

(R.8) Rafi S/o Late Noorullah @ Babu, Muslim, R/o D.No.44-14-21/14, Hanuman Nagar, Gundala Vijayawada.

పై దావాలో 3వ ప్రతివాది అగు లేటు శ్రీమతి నూర్జహాన్ గారు మరణించినందున వారి వారసులను దావాలో చేర్చుటకు గాను కోరుతూ ఈ అర్జీని దాఖలు చేసినారు. పై కోర్టు వారు పై కేసులో **7,8, వ రెస్పాండెంట్లయిన** మీ హాజరు నిమిత్తం **06-02-2025వ తేదీన ఉదయం 10.30** గంటలకు వాయిదా వేసివున్నారు. పై దావా మరియు అర్జీకి సంబంధించి మీకు ఏమైన ఆక్షేపణలు వున్న యెడల **06-02-2025 తేదీ ఉదయం 10.30 గంటలకు** పై కోర్టు ఎదుట మీరు ఖుద్దున కానీ, మీ వకీలు గారి ద్వారా కానీ, హాజరై మీకు ఏమైన అభ్యంతరాలు వున్న యెడల తెలుపుకోవలెను, లేని యెడల పై కోర్టు వారు పై అర్జీని మీ పరోక్షములో తీర్మానించుదురని తెలియజేయడమైనది.

కోర్టువారి ఉత్తర్వుల మేరకు

వాయిదా : 06-02-2025

యం.డి.వి.జోగయ్య శర్మ
అర్జీదారు/వాది పరం న్యాయవాది,కర్నూలు

రహదారి మార్జిన్లలో చెట్లు మాయం

విశాలాంధ్ర-విస్సన్నపేట: 'మొక్కలు నాటండి... పర్యావరణాన్ని కాపాడండి' అని పెద్దమొత్తం నిధులు ఖర్చు చేసి, ప్రభుత్వం ప్రచారం చేస్తోంది. ఈ ప్రచారంతో పాటు స్వచ్ఛంద సంస్థలు, నరేగా కూలీలను ప్రోత్సహించి, మరికొంత నిధులు సమకూర్చి మొక్కలు పెంచేందుకు చర్యలు తీసుకుంటోంది. పెరిగిన మొక్కలు వృక్షాలుగా మారగానే ఇష్టానుసారం వాటిని నరికి కొందరు వ్యక్తులు సొమ్ము చేసుకుంటున్నారు. విస్సన్నపేట మండలంలో ఇది ఏళ్ల తరబడి నిరాటంకంగా సాగుతున్నా, కనీసం పట్టించుకునేవారు లేరనే విమర్శలు వినిపిస్తున్నాయి. విస్సన్నపేట-ఎ.కొండూరు(ఎంఎన్‌కె రహదారి) రహదారి మార్జిన్లలో ప్రభుత్వం పెంచిన భారీవృక్షాలు పెద్దసంఖ్యలో రెండేళ్ల క్రితమే మాయమయ్యాయి. విస్సన్నపేట మండలంలో ర.భ.శాఖ అధికారులు ఎవరూ లేకపోవటంతో ఈ విషయాన్ని ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియక వదిలివేసినట్లు పలువురు స్థానికులు వాపోతున్నారు. ఈలోగా రాష్ట్రంలో ప్రభుత్వం మారింది కానీ పరిస్థితి మారలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత రహదారి మార్జిన్లలో ఏపుగా పెరిగిన చెట్లను నిరాటంకంగా చెట్లను నరికి తరలిస్తున్న ఘటనలు వరుసగా సాగుతున్నాయి. సుమారు వారంరోజుల క్రితం విస్సన్నపేట నుంచి పుట్రేల మీదుగా తిరువూరు వెళ్లే మార్గం(216హెచ్ జాతీయ రహదారి)లో కొన్ని చెట్లను నరికివేశారు. తాజాగా విస్సన్నపేట-సత్తుపల్లి ప్రధాన మార్గంలోని మార్జిన్లలో పెరిగిన చెట్లను నరికి, తరలించటం కొనసాగుతోంది. ఇప్పటికైనా ప్రభుత్వం, ఉన్నతాధికారులు మొక్కలు నాటమనే ప్రచారంతోపాటు, పెరిగిన చెట్లను నరకకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

సూర్య ఘర్ పథకంపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర- కంచికచర్ల: పరిటాల గ్రామంలో ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన అవగాహన ర్యాలీ గురువారం నిర్వహించారు. మండల తహసిల్దార్ పి జాహ్నవి మాట్లాడుతూ సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటుతో నివాస గృహాలు వారి స్వంత విద్యుత్‌ను ఉత్పత్తి చేసి విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించుకునేందుకు వీలుగా కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు.

మెడికల్ షాపుల ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-కంచికచర్ల: పట్టణంలోని మెడికల్ షాపులో తప్పనిసరిగా ఫార్మలిస్ట్ సర్టిఫికెట్‌తో పాటు ఫారం లిస్ట్ కూడా మెడికల్ షాపులో తప్పక ఉండాలని తహశీల్దార్ పి.జాహ్నవి హెచ్చరించారు. కంచికచర్లలోని 65 నెంబర్ జాతీయ రహదారిపై స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న మెడికల్ షాపు, చెవిటికల్లు సెంటర్లో ఉన్న మెడికల్ షాపులను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెడికల్ షాపులో ఫార్మలిస్ట్ సర్టిఫికెట్ ఉన్నవారే తప్పకుండా మెడికల్ షాప్‌లో ఉండాలన్నారు. డాక్టర్ రాసిన మెడికల్ స్లిప్పు లేకుండా మందులు ఇవ్వరాదని ఆ విధంగా ఇచ్చిన ఎడల ఆ షాప్ లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మందులు ఎక్స్పైరీ డేట్ చూసుకొని విక్రయాలు జరపాలన్నారు. మెడికల్ నిబంధనలకు విరుద్ధంగా మెడికల్ షాపులు నిర్వహించే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

28న పెడనలో జాబ్ మేళా

విశాలాంధ్ర-పెడన :నైపుణ్యాల అభివృద్ధి మరియు శిక్షణ శాఖ ఆధ్వర్యంలో, జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు గాను మంగళవారం నాడు పెడనలోని బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు "జాబ్ మేళా" నిర్వహించనున్నట్లు డిస్ట్రిక్ట్ కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ డి.కె. బాలాజీ తెలియజేశారు. ఈ మేళాలో, మోహన్ స్పింటెక్స్ ఇండియా లిమిటెడ్, వైస్సాక్ ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ వంటి ప్రముఖ కంపెనీల వారు పాల్గొంటున్నారని జిల్లా ఉపాధి కల్పన అధికారి డి. విక్టర్ బాబు మరియు ఏపీ ఎస్ ఎస్ డి సి సంస్థ జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డాక్టర్ పి.నరేష్ కుమార్ తెలిపారు.ఈ కంపెనీ లలో గల ఉద్యోగాలకు 7 నుండి 10 వ తరగతి, ఐటిఐ (ఫిట్టర్స్), ఇంటర్, డిగ్రీ పూర్తిచేసిన 18 నుండి 35 సంవత్సరాల లోపు వారు అర్హులని, ఎంపిక అయిన వారికి ఆసక్తికర వేతనముతో పాటు ఇతర సౌకర్యాలతో కూడిన ఉద్యోగ అవకాశాలు కలవని, మరిన్ని వివరాలకు 94404 44033 నంబర్ను సంప్రదించాలని తెలిపారు.

నేతాజీ పోరాటం యువతకు ఆదర్శనీయం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాస్ చంద్రబోస్ నేటీ యువతకు ఆదర్శనీయమని ఎన్టీఆర్ జిల్లా వాకర్స్ క్లబ్ డిప్యూటీ గవర్నర్ ఇ.కృష్ణప్రసాద్, హెల్పింగ్ టు గెదర్ వాకర్స్ క్లబ్ అధ్యక్షురాలు డాక్టర్ కోరంగి మల్లేశ్వరి అన్నారు. హెల్పింగ్ టు గెదర్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఏలూరురోడ్డు వంతెన దగ్గర ఉన్న బోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటీష్ పాలనలో మగ్గిపోతున్న ప్రజలకు అండగా నిలిచి, బ్రిటీష్ వారిని గడగడలాడించిన భరతమాత ముద్దబిడ్డ నేతాజీ అంటూ కొనియాడారు. బ్రిటీష్ పాలకు ఎదిరించేందుకు తనదైన శైలితో పోరాడిన దేశభక్తుడు చంద్రబోస్ అని అన్నారు. దేశం కన్నా ఏదీ మిన్న కాదు అని చెప్పిన చంద్రబోస్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ గవర్నర్ గుర్రం ఏడుకొండలు, క్యాబినెట్ ఆదనపు కోశాధికారి డాక్టర్ బ్రహ్మదేశం వసంతకుమార్, క్యాబినెట్ పీఆర్వో బోడి ఆంజనేయురాజు, ప్రధాన కార్యదర్శి షఫీవుల్లా, సాయి, పి,రాజారావు, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించాలి: డీఆర్వో

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం : ఈ నెల 25న జిల్లా కేంద్రంలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని, అందుకు అవసర మైన ఏర్పాట్లు చేయాలని డీఆర్ఓ కె.చంద్రశేఖర రావు అన్నారు. తన ఛాంబర్‌లో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 25వ తేదీ ఉదయం 9 గంటలకు స్థానిక లక్ష్మీ టాకీస్ సెంటర్ వద్ద నుండి జిల్లా పరిషత్ సెంటరు వరకు పాఠశాలల, కళాశాలల విద్యార్థులతో ప్లకార్డుల ప్రదర్శన, నినాదాలు చేస్తూ ఓటు యొక్క ప్రాముఖ్యత తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎన్సీసీ, నెహ్రూ యువ కేంద్రం, యువజన సంఘాలను భాగస్వామ్యం చేయాలన్నారు. అనంతరం జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాలులో జాతీయ ఓటర్ల దినోత్సవ సమావేశం నిర్వహిస్తారని, సమావేశంలో ప్రతిజ్ఞ చేయించిన అనంతరం కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు ప్రసంగం ప్రత్యక్ష ప్రసారం ఉంటుందని, వృద్ధ ఓటర్లకు సత్కారం, యువ ఓటర్లకు ఫోటో ఓటరు గుర్తింపు కార్డులు పంపిణీ ఉంటాయన్నారు. వివిధ కళాశాలల్లో పాఠవాల విద్యార్థులకు ఓటు యొక్క ప్రాముఖ్యత గురించి చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలల్లో విజేతలకు బహుమతి ప్రధానం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిదులను భాగస్వాములను చేయాలన్నారు. బందరు ఆర్డీఓ కే. స్వాతి, బందరు డీఎస్పీ చప్పిడి రాజా, డీఈఓ సివిజె. రామారావు, డిఎస్‌డిఓ ఝాన్సీలక్ష్మీ, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ ఆనంద్ కుమార్, తహసీల్దార్ నార్ వి. నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం, అభివృద్ధే లోకేష్ ధ్యేయం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గన్నవరం: స్థానిక టీడీపీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ 42వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు 42 కేజీ ల భారీ కేకును కట్ చేసి నారా లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని తెలుగుదేశం పార్టీ జీవిత కాలం సభ్యత్వంను ఎమ్మెల్యే నమోదు చేయించుకున్నారు. జిల్లాలో సభ్యత్వ నమోదులో మొదటి స్థానం నిలిపిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. లోకేష్ జన్మదిన వేడుకలు నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. క్రీస్తు పూర్వం క్రీస్తుశకం లాగా యువగళం ముందు.. యువగళం తర్వాత అన్నట్లు నారా లోకేష్ పాదయాత్ర సాగిందన్నారు. వేల కిలో మీటర్ల మేర పాదయాత్ర చేసి ప్రజల కష్టాలను తెలుసుకున్నారని, లోకేష్ పాదయాత్ర గన్నవరం చేరుకున్నప్పుడు ఆయన సమక్షంలో టీడీపీలో చేరనన్నారు. పుట్టిన రోజు నాడు కూడా రాష్ట్ర అభివృద్ధి కోసం దావోస్‌లో పర్యటిస్తున్నారని చెప్పారు. రాష్ట్ర దశ దిశా మార్చేందుకు కృషి చేస్తూ ఆ దిశగా లోకేష్ బాబు పని చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో. టీడీపీ ప్రధాన కార్యదర్శి దొంతు చిన్న, గన్నవరం మండల అధ్యక్షులు జాస్తి వెంకటేశ్వరవు, ఉంగుటూరు బాపులపాడు అధ్యక్షులు ఆరుమల్ల కృష్ణారెడ్డి, రాజేశ్వరవు, మహిళ ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయి కల్యాణి, కృష్ణజిల్లా పార్టీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి బాబు రావు, గుడవల్లి నర్సయ్య, గూడపాటి తులసి మోహన్ పలు మండలాల నాయకులు, కూటమి నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలపై అవగాహన

విశాలాంధ్ర - ఘంటసాల: ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం, కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటశాల వారు మండల పరిధిలోని బొళ్ళపాడు అంగన్వాడి సెంటర్‌లో మహిళలకు చిరుధాన్యాలతో విలువ ఆధారిత ఉత్పత్తులపై అవగాహన నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కె.వి.కె సమన్వయ కర్త డా. డి. సుధారాణి కృషి విజ్ఞాన కేంద్రంలో జరిగే నైపుణ్య కార్యక్రమాలపై వివరించి మహిళలకు స్వయం ఉపాధి పొందడానికి అవగాహన కల్పించారు. చిరుధాన్యాల (రాగులు, జొన్నలు, సజ్జలు, కొర్రలు, వరిగలు, అరికెలు, సామలు, ఉదలు మొ.) గురించి వివరించి చిరుధాన్యాలతో తయారు చేసే వివిధ విలువ ఆధారిత ఉత్పత్తులను గురించి, వాటిలో లభించే పోషక విలువల గురించి, తయారీ విధానాన్ని గురించి గృహ విజ్ఞాన శాస్త్రవేత్త జి. కృష్ణవేణి వివరించారు. రాగి లడ్డూ, రాగి చాక్లెట్ వారి చేత టేస్ట్ చేయించి వాటి ఆమోద యోగ్యతా ను తెలుసుకున్నారు. అంగన్వాడి కార్యకర్తలు గ్రామ మహిళలు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై ఆటో డ్రైవర్లకు అవగాహన

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ ఆటో లను నడపాలని ఏడీసీపీ ఏవీఎల్ ప్రసన్నకుమార్ అన్నారు. రోడ్డు భద్రత నియమాల పై సీఐ కిషోర్ బాబు ఆధ్వర్యంలో గురువారం ఆటో డ్రైవర్లకు విజయవాడ జింఖానా గ్రౌండ్‌లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రసన్న కుమార్ మాట్లాడుతూ డ్రైవర్లు విధిగా యూనిఫాం ధరించాలని, వాహన నిబంధనలు, ధృవపత్రాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. మద్యం సేవించి, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపరాదని సూచించారు. ప్రమాదాల నివారణలో తమవంతు తోడ్పాటును అందించాలని కోరారు. మహిళల భద్రత విషయంలో కూడా మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. సీఐ కిషోర్ బాబు మాట్లాడుతూ అదేవిధంగా ఆటోడ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదని, ఎక్కడపడితే అక్కడ తమ ఆటోలను నిలురాదని, నిర్దేశిత స్థలంలో మాత్రమే నిలపాలని సూచిం చారు. ఎవరైనా రోడ్డు భద్రత నియమాలు పాటించక ఉంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటా మన్నారు. అనంతరం మంచి డ్రైవింగ్, క్రమ శిక్షణ కలిగిన ఆటో డ్రైవర్లను ప్రశంసిస్తూ వారికి శాలు వతో సత్కరించారు. ఖాకీ యూని ఫామ్ షర్ట్‌ను అందజేశారు. రోడ్డు నియమాలు పాటిస్తామని, డ్రైవింగ్ లేని వారికి వాహనాన్ని నడపనివ్వమని ప్రతిజ్ఞ చేయించారు. ఎస్సై రంగయ్య, రైటర్ ఆజాద్, రాజేష్, వెంకట్, నరేంద్ర, ప్రవీణ్ పాల్గొన్నారు.

హెల్మెట్ ధారణ తప్పనిసరి

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం : జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా జిల్లా కలెక్టర్ డీకే. బాలాజీ ఆదేశాల మేరకు వారం రోజుల పాటు హెల్మెట్ వాడకంపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నారు. గురువారం మచిలీపట్నం జాతీయ రహదారిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి హెల్మెట్ ధరించని వాహన దారులకు హెల్మెట్ అవసరాన్ని వివరించి, హెల్మెట్ ఉండి ధరించని వారితో తీసుకువచ్చి ధరించేటట్లు, హెల్మెట్ లేని వారితో బిఐఎస్ మార్క్ హెల్మెట్ కొనుగోలు చేసే విధంగా రవాణా, ట్రాఫిక్ పోలీసులు ఏర్పాట్లు చేశారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తామంటూ వారితో ప్రతిజ్ఞ చేయించారు. వాహనదారుల భద్రతపై అవగాహన కరపత్రాలు పంపిణీ చేశారు. హెల్మెట్ వాడకంపై అవగాహన కోసం సెల్ఫీ ఫోటో స్టాండ్ ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ రోడ్డు ప్రమాదాల భారిన పడకుండా తమ విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని సూచించారు.

ఆటలతో మానసిక స్థైర్యం మెరుగు

విశాలాంధ్ర-కృత్తివెన్ను: ఆటల పోటీలో వలన విద్యార్థులలో మానసిక స్థైర్యం పెరుగుతుందని పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. నియోజకవర్గ స్థాయి ఆటల పోటీలను శాసన సభ్యులు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆటల పోటీలు కారణంగా విద్యార్థులలో మానసిక ఉల్లాసం, ఉత్సాహం కలుగుతాయని అన్నారు. ప్రతి రోజు విద్యార్థులు క్రమం తప్పకుండా ఆటలు ఆడితే శారీరక వ్యాయామం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూనసాని గరుడ ప్రసాదు, జడ్పిటిసి సభ్యురాలు మైలా రత్నకుమారి, మండల విద్యాధికారి ప్రసాదు, మండల టిడిపి అధ్యక్షులు ఒడుగు తులసిరావు, డిసి ఉపాధ్యక్షులు బొర్రా ఏడుకొండలు, మాజీ సర్పంచ్ బస్వాని బంగారాజు, టిడిపి పెడన యూత్ ప్రధాన కార్యదర్శి వలవల తాతాజీ కోమాళ్ళపూడి నీటి సంఘం అధ్యక్షులు కూనసాని శ్రీనివాసరావు, నాగిడి చెన్నకేశవరావు, కూనసాని చిన్న చేకూరు వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన బొబ్బ రత్నా రావ్ మెమోరియల్ చెస్ టోర్నీ

విశాలాంధ్ర - విజయవాడ స్పోర్ట్స్ : ముస్తాబాద స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషనల్ అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన బొబ్బ రత్నా రావ్ మెమోరియల్ టోర్నమెంట్ లో చిరాగ్ కొమ్మినేని విజేతగా నిలిచారు. విజేతలకు కేశినేని శివనాథ్(చిన్ని) విజేతలకు 1,12000 వారి ఆఫీసులో అంద జేశారు. ఈ కార్యక్రమంలో ముస్తబాద స్పోర్ట్స్, ఎడ్యుకేషనల్ అకాడమీ ప్రెసిడెంట్ బొబ్బ శ్రీనివాస్ కుమార్, సెక్రటరీ, ఎన్. సుజాతలు పాల్గొన్నారు.

లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - జగ్గయ్యపేట : మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా జగ్గయ్యపేటలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) నివాసంలో తెదెపా నేతలతో కలిసి ఆయన కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.